నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | పేజీలు 17

## అర్జీల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి సారించండి

### ఆయా శాఖల అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వ్యక్తిగత శ్రద్ధతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. రాయదుర్గం పట్టణం, బళ్లారి రోడ్డు సీతారామాంజినేయ స్వామి కళ్యాణమండపంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ఫబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసల్ సిస్టం- పీజీ ఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజలతో ఆర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివనారాయన్ శర్మ,

03

## 47 రోజుల్లోనే 23 వేల ఓట్ల మెజారిటి

అనంత నియోజకవర్గంలోకి వచ్చిన 47 రోజుల్లోనే 23 వేల ఓట్ల మెజారిటీతో ప్రసాద్ 2024 లో దిగ్విజయం సాధించారు. ప్రత్యర్థి వైసిపి పార్టీకి షాకుల మీద షాకులు ఇస్తున్నారట ప్రసాద్.నగరానికి చెందిన 22వ డివిజన్ బలమైన మైనార్టీ నాయకు డు కట్టుబడి బాబాజీ 500 మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. నగరం లోని హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కట్టుబడి బాబాజీ, అడ్వకేట్ ఇసాక్‌లతో పాటు 500 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో



ఆయనకు అంత సీన్ లేదు అనుకున్నారు. లోకల్ కాదు నాన్ లోకల్ అని ప్రచారం చేశారు. బలమైన ప్రత్యర్థి నేతలు మూకుమ్మడిగా ఒకటై ఆయన్ను ఓడించేందుకు అన్ని అస్త్ర శస్త్రాలను ఎక్కుపెట్టినా ప్రసాద్ సూది లాంటి మాటలతో ప్రత్యర్థులకు ఎన్నికల ముందేకాదు.. ఇప్పుడు కూడా చుక్కలు చూపిస్తూనే ఉన్నారు. ప్రజాభివృద్ధి లక్ష్యంగా ఇంటింటికి తిరుగుతూ అడుగడుగులోనూ ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారు. ఏడాది కూడా పూర్తికాకనే నాలుగు పంచాయతీలలో రూ, 10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇదే కాదు గత వైసిపి ప్రభుత్వం లోనే ప్రధాన రహదారుల గుంతలను తనదైన రీతిలో మోక్షం కలిగించి వాహన రాకపోకల ను సుగమం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అందరి మన్ననలు పొందుతూ ప్రజా ఆశీస్సులతో అర్బన్ లో అభివృద్ధి అడుగులు వేస్తున్నారు దగ్గుపాటి ప్రసాద్. 'మేజర్ న్యూస్' పరిశీలనలోకి వచ్చిన ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే..సీనియర్ నేత అనంతను చిత్తుగా 47రోజుల్లోనే ఓడించి.. 23వేల ఓట్ల మెజార్టీ తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ సహకారంతోనే సాధ్యమన్న ఎమ్మెల్యే. అనంతపురం అర్బన్






అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్



# దగ్గుపాటి! అర్బన్ అభివృద్ధిలో ఘనాపాటి!!

సూది లాంటి మాటలతో ప్రత్యర్థులకు చుక్కలు

- ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలకు నేరుగా పరిష్కారాలు
- నమ్మిన కూటమి ప్రభుత్వానికి నమ్మకస్తుడిగా పని చేస్తున్న వైనం
- అనంత పరిశుభ్రత కోసం స్వచ్ఛ అనంతలో ప్రజలనే భాగస్వాములుగా
- గత వైసిపి ప్రభుత్వంలోని గుంతల రోడ్లకు మోక్షం
- ఏడాది కూడా పూర్తికాకనే రూ.10 కోట్లతో నాలుగు పంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణాలు
- అందరి మన్ననలు పొందుతూ ప్రజా ఆశీస్సులతో అర్బన్‌లో అభివృద్ధి అడుగులు

మిగతా 4లో



వైసీపీ అసమర్థ పాలనకు సాక్ష్యం..

# విరిగిన పేరూరు డ్యాం గేట్లు..

### నీరు తెస్తామని ఉన్న గేట్లను విరగ్గొట్టి.. మరమ్మతులు చేయించలేదు..

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం..**

**పేరూరు డ్యాం గేట్ల మరమ్మతులు ప్రారంభం..**

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..**

రామగిరి మేజర్ న్యూస్: సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ప్రభుత్వం అసమర్థతకు పేరూరు జలాశయంలో విరిగిన గేట్లు సాక్ష్యమని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వర్షపు నీటితో జలాశయం నిండిన సమయంలో జాగ్రత్తలు తీసుకోకుండా గేట్లుఎత్తి వాటిని విరగ్గొట్టారన్నారు. ఆ తర్వాత వాటిని మరమ్మతులు చేయకుండా

మిగతా 2లో



# ఎలాంటి ఆందోళన వద్దు

- యూనివర్సిటీలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం
- సెంట్రల్ యూనివర్శిటీలో అమ్మాయిల భద్రత చర్యలు వెంటనే చేపడతాం..
- యూనివర్శిటీలో స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నాం..
- నిర్మాణాలు ప్రాధాన్యతగా పూర్తికి చర్యలు..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం ప్రతినిధి మేజర్ న్యూస్ సెంట్రల్ యూనివర్శిటీలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని, విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం బుక్కరాయసముద్రం మండలంలోని జంతులూరు వద్దనున్న ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్శిటీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులతో వేరువేరుగా సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ వివరాలు ఆరా తీశారు. తదనంతరం జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

మిగతా 03

అనంత నగరాభివృద్ధిలోనూ అర్బన్ ఎమ్మెల్యే వెంటే అడుగులు

అనంతపురం మార్కెట్ యార్డ్ పదవి లభించే అవకాశం?

# మాటే వేదం..

## ప్రసాద్ విజయంలో గంగారామ్



- ప్రతీదీ తలలో నాలుకలా కార్యక్రమాలు
- సేవలను గుర్తిస్తున్న కూటమి ప్రభుత్వం

2024 ఎన్నికల ముందు వరకు గంగారామ్ అంటే కొందరికి తెలుసు. అయితే ఆ రామే అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ గెలుపులో కీలకంగా వ్యవహరించారన్నది కొందరికి తెలుసు. అన్నగా భావించే ప్రసాద్ మాటే వేదంగా ఆయన చెప్పిన ప్రతి పనిని తన పనిగా భావించి ముందుకు నడిచాడు. కేవలం 47 రోజుల్లోనే రాజకీయ ప్రత్యర్థి , రాజకీయాల్లోనే అత్యంత సీనియర్ అయిన అనంత వెంకట్రామిరెడ్డి పై ఎవరు ఊహించని విధంగా 23 వేల పైచిలుకు ఓట్లతో అనంత అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుబాటి ప్రసాద్ గెలవడంలో గంగారామ్ పాత్ర ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.



అనంతపురం మేజర్ న్యూస్ : ఆయన మాటే విధంగా, ఆయన చెప్పిన పనే లక్ష్యంగా ముందుకు వెళ్లాడు. రాజకీయ ఉద్దండుల అంచనాలు సైతం తలకిం దులు అయ్యేలా అనంత అర్బన్ లో సరికొత్త రాజకీయాలకు ప్రసాద్ నేడు శ్రీకారం చుట్టారంటే అందులో గంగారా మ్ పాత్ర ప్రత్యేకం. 2024 ఎన్నికల్లో వ్యూహాత్మకమైన ఆలోచనలతో ప్రజల మనసును దోచుకుని ఓట్లుగా మలుచుకున్న పేరు ప్రతిష్టలు ఎమ్మెల్యే ప్రసాద్ కు వచ్చాయంటే అది ముమ్మాటికి ఆయన

04

## హోరాహోరీగా రాతి దూలం లాగుడు పోటీలు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న రాతి దూలం లాగుడు పోటీలు మూడవ రోజు కొనసాగాయి. న్యూ క్యాటగిరి విభాగాం పోటీల్లో 11 జతల వృషభాల పాల్గొన్నాయి. పోటీలను సోమవారం అలయ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాధవ్ ప్రారంభించారు. మంగళవారం సీనియర్ విభాగం పోటీలు ముగిసిన తరువాత విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వహకులు టిడిపి సీనియర్ నాయకులు చిన్నరెడ్డి యాదవ్ తెలిపారు. ఎస్ఐ సురేష్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## వివాదాస్పదంగా రస్తా ఆక్రమణ

### అక్రమ కట్టడాలను నిలపాలని కాలనీ వాసుల వినతి

గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలో పాత సిపిఐ కాలనీలో 19వ వార్డు



నందు రస్తా అక్రమణ వివాదా స్పదంగా మారింది. అక్రమ కట్టడాలను నిలిపాలని అ కాలనీ వాసులు ఎస్ఐ మునిసిపల్ కమీష నర్ తహశీల్దార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గుత్తి రెవెన్యూ లో 624-1నందు 8.69సెంట్లు గ్రామ కంఠం భూమిలో పెదలకు నివేశన పట్టాలు కేటాయించినప్పటికి సదరు సర్వే నెంబరులో 30 సంవత్సరాల క్రితం దక్షణ వైపు జెండా కట్టా నిర్మించుకోని పూజలు చేసుకొనేవారమన్నారు. కాగా జెండా కట్టా ముఖద్వారం తూర్పు వైపు కాలనీ లో కొందరు అక్రమంగా గోడలు కట్టి మైన్ రోడ్డు కు వేళ్లే రస్తాను అక్రమించి ప్రజలను ఇబ్బందులు పడుతున్నారని వారు ఆధికారుల దృష్టికి తీసుకేళ్లారు. సంఘటన పలుసార్లు ఘర్షణలు జరిగి కేసులు నమోదు అయినాయన్నారు. ఇప్పటికైనా ఆధికారులు పరిశీలించి జెండా కట్టాకు ఎదురుగా అక్రమంగా నిర్మిస్తున్న గోడలను నిలపాలని కొరగా సమస్యను పరిశీలించి సమస్య పరిష్కారిస్తామని ఎస్ఐ సురేష్ తెలిపారు. అప్పటి వరకు ఎలాంటి గోడవలు పడవద్దని అయన సూచించారు. రికార్డుల పరిశీలించి తమకు న్యాయం చేస్తామని మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా, తహశీల్దార్ డి.ఓబులేసు తేలిపారు.

## నూతన స్టూడియో దేవాన్ష్ డిజిటల్ స్టూడియో



అనంతపురం మేజర్ న్యూస్ : లూయిస్ డాగురె ఫోటో మరియు వీడియో గ్రాఫర్ లు అనుబంధ సంస్థలు ఈరోజు మన భార్గవా స్టూడియో అధినేత గోపాల్ రెడ్డి అల్లుడు భార్గవ్ రెడ్డి నూతన స్టూడియో దేవాన్ష్ డిజిటల్ స్టూడియో విద్యుత్ నగర్ సర్కిల్ అనంతపురం నందు మాజీ ప్రెసిడెంట్ జయచంద్ర గోపాల్ రెడ్డి అజయ్ చేతులు మీదుగా ప్రారంభించి నారు ఈ కార్యక్రమానికి మన బత్తలపల్లి నాగరాజు,బాబా రఫీ యూత్ టీం జాకీ టీం స్టూడియో మహేష్, సోనీ కమల్, సోనీ జిలాన్, వీడియో గ్రాఫర్ మహేష్, మార్కెట్ రామకృష్ణ, వీడియో మిక్సింగ్ వంశీ,మన టౌన్ ఫోటోగ్రాఫర్లు హాజరైనారు

## శ్రీ మంజునాథ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట

### విలేకరుల సమావేశంలో కేరళ పండితులు శ్రీరంగం సరున్మోహన్ తంత్రి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలోని స్థానిక శ్రీ రామేశ్వర ఆలయంలో చోళ రాజుల ఆధ్వర్యంలో ప్రతిష్టింపబడిన లింగం చాలా విశేష గల లింగమని, శ్రీ రామేశ్వర దేవాలయంలో రుద్ర యాగము, అతి రుద్ర యాగం, మహా రుద్ర యాగం, హెూమాలు తొమ్మిది రోజులు నిర్వహిస్తే చాలా మంచిదని దీనివలన గ్రామ అభివృద్ధి కోసం, వ్యాపారం, వ్యవసాయం, పిల్లలు ఆరోగ్యం, గ్రామంలో ప్రతిఇంటి క్షేమం కోసం, మండల, రాష్ట్ర శ్రేయస్సు కోసం శ్రీ రామేశ్వరాలయంలో యాగాలు హెూమాలు నిర్వహిస్తే మంచిదని కేరళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి విలేకర్ల సమావేశంలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో 50 సంవత్సరాల క్రిందట ధర్మస్థలం నుంచి శ్రీ మంజునాథ ఫోటో తెచ్చి పూజలు నిర్వహించే వారిని అనంతరం దేవాలయంలో శివలింగం ప్రాణ ప్రతిష్ట చేయడంతో గ్రామములో సర్వరోగ నివారణ, గ్రామంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అలాగే సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ట, గ్రామ అభివృద్ధి కోసం, సంతాన సౌభాగ్యం కోసం నవగ్రహ దంపతుల విగ్రహ ప్రతిష్ట నిర్వహించబడినవి అని కేరళ పండితులు తెలిపారు.

## వైసీపీ అసమర్థ పాలనకు

# సాక్ష్యం విరిగిన పేరూరు డ్యాం గేట్లు..

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్లక్ష్యం వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పరిటాల సునీత పేరూరు జలాశయం గేట్లతో పాటు ఈ ప్రాజెక్టుకు నీరు అందించే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరులశాఖల మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం పేరూరు జలాశయం గేట్ల మరమ్మతులకు 1.21కోట్ల రూపాయలు మంజూరు చేసింది. గత వారం రోజులుగా మరమ్మతు పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే విరిగిన గేట్ల బాగాలను బయటకు తీశారు. వీటిని కర్నూలుకు తీసుకెళ్లి అక్కడ మరమ్మతులు చేయించనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. సోమవారం జలాశయం వద్దకు వెళ్లి.. మరమ్మతులను పరిశీలించి.. ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేరూరు జలాశయంకు హంద్రీనీవా నీళ్లు తీసుకొస్తామని ప్రకాష్ రెడ్డి ప్రగల్భాలు పలికారని.. తీరా చూస్తే ఉన్న గేట్లను కూడా విరగ్గొట్టి పెట్టారన్నారు. అప్పట్లో వర్షానికి జలాశయంలోకి నీరు వస్తే.. అది ఏరుపాలైందన్నారు. ఆ తర్వాత గేట్ల మరమ్మతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీని వలన జలాశయంలోకి నీరు వచ్చిన నిలబడని పరిస్థితి ఏర్పడిందన్నారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జలాశయం గేట్ల మరమ్మతులు చేపట్టినట్టు వివరించారు. ఈ పనులు మూడు నెలల్లోపు పూర్తవుతాయన్నారు. హంద్రీనీవా గురించి, రైతుల ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నట్టుగా మాట్లాడే ప్రకాష్ రెడ్డి.. తన హయాంలో గేట్లు విరగ్గొట్టి.. వాటికి ఎందుకు మరమ్మతులు చేయించలేదని ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తోందని.. పేరూరుకు హంద్రీనీవా నీరు కూడా తీసుకొస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# కన్నుల పండువగా శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట

### మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి చేతుల మీదుగా ప్రతిష్ట కార్యక్రమాలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవస్థానం ముందర ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలు సోమవారం కేరళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి వారి అమృత హస్తాలతో ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. బెలుగుప్ప గ్రామంలో వెలసిన శ్రీ మంజునాథ స్వామి దేవాలయం నిర్మాణం జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి వారి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట, దంపతుల నవగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు. పూజా కార్యక్రమాలు సోమవారం ఉదయం 6 : 30 నిమిషాలకు మహాగణపతి హెూమం, మృత్యుంజయ హెూమము, మహాసుదర్శన హెూమము నిర్వహించి 9:30 కు



నవగ్రహ ప్రతిష్ట 11:15 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ట భక్తుల నడుమ అత్యంత వైభవంగా ప్రతిష్టింపబడినది. అనంతరం పూర్ణాహుతి మంగళహారతి వైభవంగా నిర్వహించారు. 12:30 నిమిషాలకు శ్రీ మంజునాథ స్వామి వారి అభిషేకము, బ్రహ్మ కలశా భిషేకం, మహా మంగళ హారతి నిర్వహించారు మధ్యాహ్నం ఒక గంటకు అన్నదాన వితరణ సేవ రిటైర్డ్ ఉపాధ్యాయులు కే. అనంతమ్మ, కీర్తిశేషులు పి. రామి రెడ్డి కుమారుడు పి. సోమశేఖర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలు బెలుగుప్ప గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, శ్రీ మంజునాథ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య కల్గివుంటేనే..

# రైతుకు అన్ని రకాల ప్రభుత్వ సాయం

### సొంత భూమి ఉన్న ప్రతి రైతు నమోదు చేయించుకోవాలి

### ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి శుభకర్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అందించే 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ( యూనిక్ ఐడి ) కలిగి ఉంటేనే రైతుకు అన్ని రకాల ప్రభుత్వ సాయం సహకారం అవుతుందని, సొంత భూమి కలిగిన ప్రతి రైతు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని రైతు సేవా కేంద్రం లో ఏవో శుభకర్ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాముఖ్యత పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సొంత భూమి కలిగిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అందిస్తుందని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొంత భూమి ఉన్న రైతుకు మాత్రమే యూనిక్ ఐడి వర్తిస్తుందని చెప్పారు. వ్యవసాయా నికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



అందించే పలు సంక్షేమ పథకాలు, రాయితీలు పొందాలంటే విశిష్ట గుర్తింపు సంఖ్య ను ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు గుర్తు చేశారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఈ ఏడాది నుంచే అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట నష్టపరిహారం, పంటలకు మద్దతు ధర, పంట కొనుగోళ్లు, విత్తనం, పనిముట్ల రాయితీ, పంట రుణాలు పొందాలంటే సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు అందుబాటులో ఉన్నారని గుర్తు చేశారు. పట్టాదారు పాసుపుస్తకం లేదా 1బీ అడంగల్, ఆధార్ కార్డ్, ఆధార్ నంబరుకు అనుసంధానమైన ఫోన్ నంబరు తీసుకొని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం రెండింటిలో పేరు ఒకేలా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. సొంత భూమి కలిగిన ప్రతి రైతు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల వ్యవసాయ సాయం తీసుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన





ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా

### వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ. కోరి బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకుంటాం: ఎంపీ అంబికా

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జంతలూరులోని సెంట్రల్ యూనివర్సిటీ నందు గత కొన్ని రోజులుగా విద్యార్థులు మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో స్వయంగా వారి సమస్యలు తెలుసుకుని మీడియా ముఖంగా మాట్లాడారు. యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల కల్పనలో యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదంటూ, నిన్న జరిగిన సంఘటన మొదటి సారి కాదని, ఇదే సంఘటన డిసెంబర్ 8 న కూడా జరిగిందని,ఈ విషయం మీద అప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కి మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి లేఖ రాశానని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొకసారి సంబంధిత కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ.కోరి నిర్లక్ష్యం మీద, గతంలో జరిగిన సంఘటన పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల భద్రతా దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత విషయంలో తగిన సూచనలు చేయడం జరిగింది. 24 గంటలు సీసీటీవీ ద్వారా నిఘా ఉంచాలని, అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ జగదీష్ కళాశాల ప్రాంగణం కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి అక్కడ జరుగుతున్న పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి సారించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

డీఆర్వో మాలోల, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, మల్లికార్జున, జిల్లా వ్యసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబుతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ గ్రీవెన్స్ లో ప్రజల నుండి మొత్తం 360 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వచ్చే సోమవారం నుండి మిగిలిన నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆయా శాఖల పరిధిలో పీజీఆర్ఎస్ అర్జీలకు 70 నుండి 80 శాతం పరిష్కారం ఉందని, దానిని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వారం నుండి జిల్లా అధికారులు వారి పరిధిలో వచ్చిన అర్జీలను పరిష్కరించి, అర్జీదారుని స్పందన ఎలా ఉంది అనేది జిల్లా అధికారుల గ్రూపులో పోస్ట్ చేయాలన్నారు. ఈనెల రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ వాట్సప్ గవర్నెన్స్ మొదలు పెట్టారని, రాబోయే రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వస్తున్న సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛభారత్. జీఎస్ డబ్ల్యుఎస్ కింద సర్వే పూర్తి చేయాలని, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, జియోట్యాగింగ్ తదితర అంశాలపై సర్వే చేయాలని ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచరాదని, పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఆర్.రామచంద్రారెడ్డి, సీపీఓ అశోక్ కుమార్, డ్వామా పీడీ సలీంభాష, డీఆర్డీఏ పీడీ ఈశ్వరయ్య, ఐసీడీఎస్ పీడీ వనజా అక్కమ్మ, హార్టికల్చర్ డీడీ నరసింహరావు, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డీపీఓ నాగరాజు నాయుడు, డీఎంహెచ్ ఓ ఈ. బీ దేవి, డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్, డీటీసీ వీర్రాజు, జిల్లామైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఎల్డీఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డీఐపీఆర్ఓ గురుస్వామి శెట్టి, ప్రభుత్వాసుపత్రి సూపరింటిండెంట్ డా. వెంకటేశ్వర్రావు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, డీసీఓ అరుణకుమారి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డీఈఓ ప్రసాద్‌బాబు, డీటీ డబ్ల్యుఓ రామాంజినేయులు, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, హెచ్చెల్సీ ఎస్ఈ రాజశేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ వెంకటస్వామి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కౌఠారి, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, పీజీఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆందోళన వద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం నిర్వహించామని, యూనివర్శిటీలో సౌకర్యాలు బాగా లేకపోవడం వల్ల, సెక్యూరిటీ సమస్యలున్నాయని మీడియాలో రావడంతో వెంటనే అధికారులను ఇక్కడికి పంపించడం జరిగిందన్నారు. స్థానిక తహసిల్దార్, సిఐ, ఆర్డిఓ, డిఎస్పిలు ఇక్కడికి చేరుకున్నారన్నారు. తాను, జిల్లా ఎస్పీ ఇక్కడికి రావడంతో విద్యార్థులు తమకు కొన్ని సమస్యలు చెప్పుకోవాలని అనుకున్నారని, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో తాము మాట్లాడడం జరిగిందన్నారు. ఇక్కడ రెండు పెద్ద సమస్యలు ఉన్నాయని, ఇది కొత్త యూనివర్సిటీగా ఏర్పాటు అవుతోందని, నిర్మాణంలో ఉందని, 491 ఎకరాలలో ఏర్పాటు అవుతోందని, ఇక్కడ వివిధ దశలలో పనులు జరుగుతున్నాయన్నారు. బాలికల హాస్టల్ లో సేఫ్టీ మరియు సెక్యూరిటీ అనేది యూనివర్సిటీ వారు ఏర్పాటు చేయాల్సినదని, అయినా సరే విద్యార్థినీల సేఫ్టీ మరియు సెక్యూరిటీ అనేది చాలా ముఖ్యమైనదన్నారు. అమ్మాయిల భద్రత అంటే ముఖ్యమైనదిగా చూస్తాం కాబట్టి అందుకు వెంటనే చర్యలు చేపడతామన్నారు. సౌకర్యాల కల్పనకు సంబంధించి అకడమిక్ సౌకర్యం, ఫ్యాకల్టీ ఏర్పాటు, లాంటి వాటిపై వివరంగా మాట్లాడుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామనే నమ్మకాన్ని ఇవ్వడం జరిగిందని, ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి అనే విషయమై యూనివర్సిటీకి లిఖితపూర్వకంగా కూడా రాయడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీలో స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇందులో యూనివర్సిటీ తరఫునుంచి కొంత మంది అధ్యాపకులు, విద్యార్థులు, డేస్ స్కాలర్స్ మరియు హాస్టల్ విద్యార్థులు ఉంటారన్నారు. స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం ఏర్పాటు చేయడం వల్ల సమావేశాలు నిర్వహించుకుని ఇలాంటి సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. హాస్టల్ కి యాక్సెస్ కంట్రోల్ చేయడం, అదనంగా సెక్యూరిటీ కావాలనుకోవడం, ఇలాంటివి పెట్టుకోకపోవడం వల్ల కమ్యూనికేషన్ లో గ్యాప్ అనేది కనపడిందని, అది కూడా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. మే నెల వరకు సెంట్రల్ యూనివర్సిటీలో పరీక్షలు ఉన్నాయి కాబట్టి స్థానిక తహసిల్దార్ పుణ్యవతి ప్రతివారం వచ్చి యూనివర్సిటీని తనిఖీ చేసి విద్యార్థులతో ఇంటరాక్ట్ అవడం జరుగుతుందని, హాస్టల్ వద్ద జరుగుతున్న నిర్మాణాలు ప్రాధాన్యతగా పూర్తి చేయడం చేయాలని, దీనిని పర్యవేక్షణ చేస్తారన్నారు. అలాగే అధ్యాపకులతో కూడా సమావేశం నిర్వహించామన్నారు. విద్యార్థులకు కూడా ఎలాంటి ఆందోళనకు గురికావద్దని తెలియజేశామని, పరీక్షలపై దృష్టి సారించాలని చెప్పామన్నారు. ఇక్కడికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు వచ్చారని, చాలా ఉత్తమ విద్యార్థులు ఉన్నారని, యూనివర్సిటీలో సమస్యలన్నీ



పరిష్కారం చేస్తామన్నారు. హాస్టల్ భవనం నిర్మాణంలో ఉంది కాబట్టి సెక్యూరిటీ మరియు ప్రైవసీ ఇబ్బంది కలుగుతోందని విద్యార్థినీలు చెప్పడం జరిగిందని, ఇందుకోసం వర్క్ టైమింగ్స్ ఏర్పాటు చేస్తున్నామని, రాత్రిపూట కన్స్ట్రక్షన్ వర్క్ అనేది ఉండదని, ముందు ప్రాధాన్యతగా హాస్టల్లో పనులు పూర్తి చేస్తామని, అలాగే మహిళా అధికారులను కూడా పంపిస్తామన్నారు. జిల్లా ఎస్పీ సెక్యూరిటీ ఆడిట్ చేయిస్తున్నారని, అందులో ఈరోజు మహిళా ఎస్పై కూడా వచ్చారని, తహసిల్దార్ కూడా స్వయంగా వెళ్లి వాష్ రూమ్ లను పరిశీలన చేశారన్నారు. సంపూర్ణమైన ప్రైవసీపరంగా ఆడిట్ అనేది జరిగిందన్నారు. అదే కాకుండా సెక్యూరిటీ ఆడిట్ అంటే సీసీ కెమెరాలు హాస్టల్ చుట్టుపక్కల నాలుగు దిశలలో కెమెరాలు ఏర్పాటు, వాటికి పవర్ బ్యాకప్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని, వాటికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ఇలా పలు సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. స్టూడెంట్స్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం అనేది ఉంటే ఇలాంటివి వారి స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. యూనివర్సిటీలో సిస్టం మరింత బలోపేతం కావాలన్నారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు వచ్చినా వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఇక్కడ భనవ నిర్మాణాలు మూడు దశల్లో చేశారని, అవసరమైన భూమి, విద్యుత్ సమస్యలు, ఇతర సమస్యలు ఖచ్చితంగా పరిష్కారం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, ఫిర్యాదు ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేస్తామన్నారు. ఇంతకుముందు యూనివర్సిటీలో జరిగిన మొదటి ఘటనపై కేసు నమోదు అయిందని, దానిపైన ఇన్వెస్టిగేషన్ పురోగతి జరుగుతోందన్నారు. ఇంతకుముందు ఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాలు, లైటింగ్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, లాంటి విషయమై కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందని, వాటిలో కొన్ని అమలు చేయడం జరిగిందని, మరికొన్ని అమలు చేస్తామని చెబుతున్నారన్నారు. అది కాకుండా పూర్తిస్థాయి సెక్యూరిటీ ఆడిట్ ఈరోజు రాత్రికి, రేపటికి పూర్తి చేయడం జరుగుతుందని, దానిని అమలు చేసేందుకు వీసీకి వివరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ డీన్ ఎన్.కోరి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎస్పీ వెంకటేశులు, తహసిల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలువపల్లిలో గుర్తుతెలియని
# వ్యక్తులచే డ్రిప్పు వైర్లకు నిప్పు

### దాదాపు రూ.3లక్షల నష్టం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిని కాలువపల్లి గ్రామానికి చెందిన రైతులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జి. రవినాథ్ రెడ్డి చెందిన తోటలో డ్రిప్పు వైర్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో డ్రిప్ వైర్లు కాలిపోవడంతో దాదాపు మూడు లక్షల నష్టం వాటిల్లని రైతుల తెలిపారు, రైతు తెలిపిన వివరాలు మేరకు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జి రవినాథ్ రెడ్డి రైతులకుచెందిన ఎనిమిది ఎకరాల తోటలో మొక్కజొన్న పంట వేయడం జరిగిందని మొక్కజొన్న పంట తొలగించిన తర్వాత డ్రిప్పు వైర్లను అలాగే ఉంచామని శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు తోటకు నిప్పు



పెట్టడం ముగ్గురు రైతులకు చెందిన ఎనిమిది ఎకరాల కు చెందిన సిగ్నెంట్ కంపెనీ కొత్త డ్రిప్ వైర్ అగ్నికి ఆహుతి అయిందని దాదాపు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. కావున దీనికి సంబంధించిన అధికారులు పంటపొలాలలో కాలిన డ్రిప్ వైర్లను పరిశీలించి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకో వాలని అధికారులకు రైతులు తెలిపారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది : కుందు శ్రీనివాసుల రెడ్డి



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని బిజేపి నాయకులు కుందు శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. పుట్లూరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ప్రతి సోమవారం కూడా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి ఫిర్యాదులు అందించడానికి వచ్చిన ప్రజల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గత 70 వారాల నుండి అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని తెలియజేశారు. దాతలు ఎవరైనా ఇక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించ వచ్చని తెలియజేశారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు,నగరూరు పెద్దన్న,బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న సందర్శకుల వసతి కేంద్రం లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. చికిత్స కోసం వచ్చిన అతను సందర్శకుల వసతి కేంద్రంలోనే ఉంటూ జీవనం సాగించేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం అపస్మానిక స్థితిలో పడి ఉన్న అతనిని గమనించిన స్థానికులు విషయాన్ని వైద్యులకు తెలియజేశారు. దీంతో అతని పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. వారి కుటుంబ సభ్యులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హులికల్లు సచివాలయానికి దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

### పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని వెల్లువెత్తుతున్న ఆరోపణలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని హులికల్లు సచివాలయానికి దారి లేక గ్రామస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. ఈ క్రమంలోనే పలు మార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకో వడం లేదు ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు సకాలంలో వర్షాకాలంలోనే కాకుండా మామూలు రోజుల్లో కూడా అక్కడ దారి లేక ఉన్నత పాఠశాల నుంచి వెళ్లే దుస్థితి నెలకొంది. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించడం లేదు. కనీసం దారి లేక సచివాలయంకి ఎలా వెళ్లాలి అంటూ అక్కడున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యం లో సోమవారం ఉదయం అక్కడ నీటి పైపు పగలడంతో సచివాలయంలోకి వెళ్లే దారి స్తంభించిపోయింది. ఆ నీటి మడుగులో పలువురు కిందపడి గాయా లపాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు స్పందించక పోవడం బాధాకరం విషయం అన్నారు ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సచివాలయానికి వెళ్లేదారి చూపించాలని గ్రామస్తులు కోరుతున్నా రు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి, సచివాలయసిబ్బంది, నాగరాజు, ఓం శివప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హులికల్లు సచివాలయంలో ఫార్మర్ డే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొన్న రైతులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని హులికల్లు సచివాలయంలో సోమవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. రైతులకు సంబంధించిన ఈ ప్రక్రియకు ప్రభుత్వం 11 అంకెల నంబర్ను ఇవ్వనుంది. ప్రక్రియ అనంతరం ఆ నంబర్ను ఇస్తున్నట్లు వ్యవసాయ సహాయకుడు ఓం శివ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు త్వరితగతిన నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న తర్వాత రైతులకు సంబంధించిన ఐడి నెంబర్ వస్తుందని ఆయన తెలిపారు.

# మాటే వేదం...

## ప్రసాద్ విజయంలో గంగారామ్

▸▸ మొదటి పేజీ తరువాయి



వెన్నంటే నడిచిన గంగారాంకే సొంతం. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిదీ నమ్మకంగా, అందరిని ఒప్పించి మెప్పించగల సమర్ధుడిగా, ప్రతిపక్ష పార్టీలకు వెన్నులో వణుకు పుట్టించిన నాయకుడిగా టిడిపి సీనియర్ నాయకుడు గంగారామ్ తన పేరును సొంతం చేసుకున్నాడు.

### అనంతపురం మార్కెట్ యార్డ్ పదవి లభించే అవకాశం?

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు అత్యంత నమ్మకస్తుడిగా, ఏ పని చెప్పినా చేసుకుని వచ్చే మనస్తత్వం కలిగిన గంగారంకు తెలుగుదేశం అధిష్టానం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే రిఫరెన్స్ మేరకు అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలని చూస్తున్నట్లు తెలిసిం ది. అదే నిజమైతే అనంతపురం అర్బన్ లో ఇప్పటికే స్థానిక ప్రజా ప్రతి నిధి దగ్గుబాటి ప్రసాద్ ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు ఏ రోజుకు ఆరోజు సమస్యలు తెలుసుకుని పరిష్కారం జరిగేలా అర్బన్ ఎమ్మెల్యేతో చర్చించిసమస్యలకు పరిష్కారం చూపుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. అసలు అనంతపురం రాజకీయాల్లో గంగరామ్ పాత్ర ఏంటి అన్నదానిపై అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఆ విషయాలు మరిన్ని తెలియజేస్తామని 'మేజర్ న్యూస్' ఈ సందర్భంగా పాఠకులకు తెలియజేస్తున్నాం.

## సబ్ రిజిస్ట్రార్ అవినీతిలో

# కూటమికి వాటాలు ఉన్నట్లేనా?

-కొల్లగొడుతున్నా ప్రశ్నించకపోవడంపై పలు అనుమానాలు

-కూటమి ప్రభుత్వంపై ప్రజలు శాపనార్థాలు

-ఇక్కడి అవినీతిపై హైకమాండ్ భారీగా ఫిర్యాదులు?

**ధర్మవరం మేజర్ న్యూస్:** జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా ధర్మవరం రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి తిమింగలాలు కొల్లగొడుతున్న కూటమి ప్రభుత్వం మచ్చుకైన చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సాక్షాత్తు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్న పల్లెత్తు మాట అనకపోవడం తో వారిని అంతర్గతంగా ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది.

దీంతో ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే క్రయవిక్రయదారులు వారు చెప్పే లో ఫీజు (సబ్ రిజిస్టార్ కి ఇచ్చే మామూల్లు) దాటికి తట్టుకోలేక కాకా వికలం చెందే పరిస్థితి క్రయవిక్రయదారుల్లో నెలకొంటోంది. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే కొనుగోలు దారులకు ముచ్చెమటలు పట్టించేలా అటు కార్యాలయ అధికారి ఇటు రైటర్లు కుమ్మక్కై వారి జేబులు గుల్ల వేస్తుండడంతో శాపనార్థాలు తప్ప ఏమి చేయలేని పరిస్థితి ధర్మవరం రిజిస్టర్ కార్యాలయంలో చోటు చేసుకుంటుంది. తద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే వెనుకడు వేసే పరిస్థితి ఇక్కడ లేకపోలేదు. ఇప్పటికే భూములు లేదా స్థలాలు కొనుగోలు చేసిన వారు రిజిస్ట్రేషన్ కోసం 7.5% ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లిస్తుండగా వాటికి అదనంగా ఇక్కడ మరో 10 శాతం దాకా వివిధ రూపాలలో అక్రమంగా ప్రజల నుంచి బాహాటంగా గుంజుతున్నారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ధర్మారం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి పారితేరిపోతోంది.

### ప్రతిరోజు రూ. లక్షల్లో గుంజుడే..

రిజిస్ట్రేషన్ కార్యాలయం పనిచేసిందంటే ప్రతిరోజు 10 నుంచి 15 లక్షల



రూపాయల దాకా అదనంగా అందరూ ఏకమై దోపిడీ చేస్తున్నారని ప్రజలే బాహాటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. కార్యాలయ అధికారి తమ చేతికి మట్టి అంటకుండా రైటర్లనే మధ్యవర్తులుగా ఏర్పాటు చేసుకొని సెంటు లేదా ఎకరం ప్రకారం దిగినట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసినీయ సమాచారం. వారు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. ఎప్పుడు లేని విధంగా భారీ ఎత్తున అవినీతి జరుగుతున్న ఎన్డీఏ కూటమి లోని మూడు ప్రధాన పార్టీల నాయకులు కూడా కనీసం పట్టించుకోకపోవడం వల్ల అనుమానాలకు దారి తీస్తోంది.

### కూటమి ప్రభుత్వానికి వాటా వెళ్తోందా?..

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ఐ కమాండ్ కు ఫిర్యాదు వెళ్తున్న స్థానిక కూటమి ప్రభుత్వంలోని పెద్దలు పట్టించుకోకపోవడం చూస్తుంటే వాటాలు వెళ్తున్నాయనే అనుమానాలు పట్టణవ్యాప్తంగా వినిపిస్తోంది. అందుకు ప్రధాన కారణం కొందరు రైటర్లు కూటమి నాయకుల పేర్లు చెప్పి ఇష్టారాజ్యంగా వసూళ్ల పర్వానికి పాల్పడుతూ ఉండడమే. రిజిస్టర్ కార్యాలయం పై వస్తున్న అవినీతి ఆరోపణలు ప్రజల నుంచి బాహాటంగా వ్యక్తం అవుతున్న వారిపై చర్యల కు వెనుకాడడం చూస్తుంటే కూటమి ప్రభుత్వానికి వాటా వెళ్తుందో అన్న అనుమానాలు కూడా లేకపోలేదు. దీంతో చేసేదేమీ లేక పలువురు ఎన్ డి ఏ కూటమిలోని ఐ కమాండ్ కు ఫిర్యాదులు చేయగా మరికొందరు అదే దారిలో నడవడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతిని అరికట్టకపోతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.











# దగ్గుపాటి! అర్బన్ అభివృద్ధిలో ఘనాపాటి!!

▸▸ మొదటి పేజీ తరువాయి

చేరారు. వీరందరికీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో ప్రజల చెంతకు నిత్యం అందుబాటులో ఉంటామని,పరిశుభ్రత విషయంలో ఇక నుంచి కఠినంగా అధికారులు వ్యవహరించేలా చూస్తామన్నారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశుభ్రత విషయంలో ఇక నుంచి కఠినంగా ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు లక్ష్యంగా అడుగులు వేస్తూ ఉన్నారు.

## శివుడూ నీ పేరు సార్థకం!!

ఆయన ఆ అధ్యక్ష పదవికి సరైనోడు అని నిరూపించుకుంటున్నాడు. జిల్లాలో కూటమి ప్రభుత్వంలోని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా ఠక్కున వాలిపోతూ సాయం చేస్తున్నాడు. అన్నా అన్నవారికి అడుగడుగునా అండదండగా ఉంటూ తన శక్తికి మించిన సాయం చేస్తున్నాడు. కూటమి ప్రాంతంలోని కార్యకర్తలను కాపాడుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కార్యకర్తలే పార్టీకి బలమైన పునాదులు లాంటివారు అని భావించి వారికి ఎల్లవేళలా అండదండగా ఉంటున్నారు. ఎవరైనా కార్యకర్త మరణించిన వారి అంతిమ సంస్కారాల్లో పాల్గొంటూ శివుడు నువ్వు సూపర్ అనేలా తన పేరును సార్థకం చేసుకుంటున్నాడు తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్.













## రత్నం లాంటి రాయల్

ఆయన మాట పదును. 2024 ఎన్నికల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయంలో తన వంతు కృషి చేశాడు. ఇది జీర్ణించుకోలేని ప్రత్యర్థులు ఆ రాయల్ కు అడుగడుగునా పెట్టిన ఇబ్బందులు మాటల్లో చెప్పలేనివి లెక్కలేనన్ని. అర్బన్ పరిధిలో ఏ చిన్న తప్పిదం జరిగినా అంతటికి మధునే కారణమని, ఆయన వెనక ఎమ్మెల్యే ఉండి నడిపిస్తున్నాడని భూతద్దం పెట్టిప్రచారం చేస్తున్నాయి వైరివర్గాలు. అయినప్పటికీ.. అన్ని విధాల సేవా కార్యక్రమాలతో అండదండగా ఉంటున్న 40 డివిజన్ రాయల్ మధు బడుగు బలహీనవర్గాల విషయంలో రత్నం లాంటివారు అని పలువురు అభివర్ణిస్తూ ఉండడం విశేషం. అయితే కళ్ళ ముందు జరిగే అన్యాయాన్ని ప్రతిఘటిస్తున్న ఈ రాయల్ కు ఊహించని కొన్ని పరిణామాలు ఎదురవుతున్నాయి. అయితే వాటన్నింటినీ లెక్కచేయకుండా తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు ఆదేశాల మేరకు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో ప్రజాసేవలో రాయల్ రత్నంలాగా ముందుకు పోతూ ఉండడం పై పలువురు కూటమి ప్రభుత్వంలోని శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 75 పిటీషన్లు

### - ఎస్పీ వి.రత్న



పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)కు వచ్చిన పిటీషనర్లతో మర్యాదగా వ్యవహరించి చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిఎస్పి ఆదినారాయణ, ఏఆర్డిఎస్పి శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనువిందుగా ప్రసన్న పార్వతీ భోగేశ్వరుని కల్యాణం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని భోగేశ్వరస్వామి దేవాలయంలో భక్తాదుల సహకారంతో శివమాలదీక్షా భక్తుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ ప్రసన్న పార్వతీ సహిత భోగేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం సోమవారం కనువిందు చేసింది. ఆదిదం పతుల కల్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చార ణల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం కమనీయంగా జరిపించారు. ప్రసన్న పార్వతీ సమేతంగా భోగేశ్వర స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా వివిధ పుష్పాలతో అలంకరించిన పల్ల కిలో ఉంచి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణలతో మారుమోగింది. ఈ కల్యాణోత్సవానికి గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, గుంతకల్లు ఇంఛార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. వేదపండితులు వారికి ఆశీర్వచ నాలు చేశారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

## మున్సిపల్ అధికారులపై తొడలు కొట్టడం ఏంటి రమేష్ రెడ్డి...

### - టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి హరినాథ్



తాడిపత్రి మేజర్ న్యూస్: మున్సిపల్ అధికారులపై తొడలు కొట్టడం ఏంటి రమేష్ రెడ్డి అంటూ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి హరినాథ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక వీడియో విడుదల చేశారు.వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి పుట్లూరు రోడ్డు టైలర్స్ కాలనీ దగ్గర ఒక నిర్మాణం చేపట్టారు. అయితే ఈ నిర్మాణం ప్లానింగ్ అప్రూవల్ కు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారని మున్సిపల్ అధికారులు గుర్తించి శనివారం కూల్చివేశారు. ఈ విషయం ఆయన దృష్టికి రావడంతో ఘటనా స్థలానికి చేరుకొని మున్సిపల్ అధికారులపై కట్టడాలు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. అలాగే అధికారులపై తొడ కొట్టి దమ్ముంటే చూసుకుందాం రండి అంటూ సవాల్ విసిరారు. ఈ విషయాన్ని ఖండిస్తూ సోమవారం హరినాథ్ ఒక వీడియో పోస్ట్ చేశారు. ఆయన మాట్లాడుతూ తస్మాత్ జాగ్రత్త రమేష్ రెడ్డి , నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాడు అంటూ హెచ్చరించారు. తొడలు కొట్టేది అధికారుల మీద కాదు , నీకు తొడలు కొట్టాలని మోజుంటే టైం ,డేట్ చెప్పు మా దళితులు అంతా వచ్చి నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

### మహిళల ఫిర్యాదులను ప్రాధాన్యతగా

## సకాలంలో పరిష్కారం చూపండి : ఎస్పీ




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మహిళల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" లో జిల్లా ఎస్పీ 80 పిటీషన్లు స్వీకరిం చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.

# శిల్పకళలకు వైభవం.. లేపాక్షి ఆలయం..

### - దక్షిణ భారత దేశంలోని అతిపెద్ద దేవాలయం - కళ్ళు చెదిరే ఆశ్చర్యాలు అద్భుతాలు లేపాక్షికి సొంతం

### - శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం - ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్







లేపాక్షి, మేజర్ న్యూస్ : భారత దేశంలో అతి పెద్ద నంది విగ్రహం గల దేవాలయం. ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి అనంతపురం జిల్లా లేపాక్షి మండల కేంద్రంలో ఉండటం విశేషం. ఈ దేవాల యం 15వ శతాబ్దంలో విజయనగర రాజుల కాలంలో విరుపణ్ణ. వీరణ్ణ అనే సహోద రులచే-నిర్మించబడినది. ప్రాచీన, చిత్ర, శిల్ప కళలకు కాణాచిగా పేరుగాంచినది. దేశ, విదేశాలలో లేపాక్షి చీరలు, డిజైన్లు బార్డర్లకు విశేష ఆద రణ పొందింది. ఈ దేవాలయం నందు వీరభద్రస్వామి. పాపనాశేశ్వ రస్వామి. రఘునాథస్వామి, దుర్గాదేవి తదితర దేవతలు ఒకే స్థలం నందు ఉండటం చాలా విశేషం. కేంద్ర పురాతత్వ శాఖవారు విమాన గోపురాలు. ప్రాకారాదులు, సంద రమైన



పార్కులు నిర్మించి దేవాలయాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మాఘ బహుళ ద్వాదశి నుం చి పాల్గుణ శుద్ధ పాడ్యమి వరకు జరు గుతాయి. ఆలయంను సందర్శించే భక్తులు ముందుగా గణపతిని దర్శించి ఆ తరువాత వీరభద్రస్వామికి పూజలు చేస్తుంటారు. గణపతి విగ్రహం ప్రక్కనే వున్న బండపై సాలే పురుగు. భక్తకన్నప్ప, సర్పము, ఏనుగు, శివలిం గాలకు పూజలు చేస్తు న్నట్లు మలిచారు. దీనిని బట్టి శ్రీకాళహస్తి ఆలయం ఈ ఆలయం కంటే ముందుగా నిర్మించినట్టు ఆను వాళ్లు చెబుతు న్నాయి.

### ఆగిన పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మంటపము



పార్వతీ పరమేశ్వ రులు కల్యాణ మంట పము అంసపూర్తిగానే వుంది. ఆలయ నిర్మాణ కర్త విరుపణ్ణ ఖజానా పైకము అనవసరముగా ఖర్చు పెట్టాడని, ఆలయ నిర్మాణానికి ప్రభువుల అనుమతి తీసుకో లేదని, విరుపణ్ణ మీద గిట్టని వారు కొందరు రాజుతో లేనిపోని నిందలు చెప్పినట్టు స్థానికుల ప్రతీతి. ఆ నిందలు విన్న రాయలవారు నిజ మని నమ్మి ఆగ్రహించి విరుపణ్ణ కన్నులు తొలగించమని ఉత్తర్వులు చేసినా రని. ఆ ఉత్తర్వులు విన్న విరుపణ్ణ నా కన్నులను నేనే తీసి నా స్వామికి అర్పించెదనని రెండు కళ్లు ఉడబెరికి గోడకు విసిరినట్టు, దీనివల్ల కల్యాణ మంటపము అంసపూర్తిగా వుందని చెబుతున్నారు.



### వేలాడే స్తంభం

ఆలయంలోని ఈశాన్య భాగంలో వేలాడే స్తంభం వుంది. ఈ స్తంభం మీదే ఆలయం పూర్తిగా ఆధారపడింది. నేలను తాకకుండా 80 అడుగులు పై కప్పు నుండి నిలబడి వుంది. దీనిని అంతరక్ష స్తంభం అని కూడా అంటారు. బ్రిటిష్ వారి పాలనలో ఓ ఆంగ్ల ఇంజనీర్ ఈ స్తంభం ను పరీక్షించి దీనిని పక్కకు నెట్టించాడు. అయితే 3 అంగుళం మినహా పూర్తి స్తంభం భూమికి తాకకుండా వుంది. ఆలయంకు విచ్చేసే పర్యాటకులు విఐపిలకు ఇదొక అద్భుతమైన అను బూతి పొందుతు న్నారు.

### ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది విగ్రహం

ఏడు శిరస్సుల నాగేం ద్రుని విగ్రహానికి ఎదు రుగా పర్లాంగా దూరములో ఒకే రాతిపై మలచబడిన నంది విగ్రహం వుంది. ఇంతటి అందమైన విగ్రహం భారత దేశంలో ఎక్కడా లేదని చెబుతుంటారు. 15 అడుగుల ఎత్తు. 27 అడుగుల పొడువుతో పైకి లేచి వస్తున్నట్టు కనబడతుంది. ఈ నంది శరీర భాగ మంతా అలంకరించిన గుడ్డలు, గజ్జెలు, గంటలు, మువ్వలతో, వచ్చే యాత్రికులను ఆకర్షించే విధంగా వుండడం విశేషం. ఈ విగ్రహంను చూసిన అడవిబాపిరాజు ' లేపాక్షి బసవయ్యా లేచి రావయ్యా అన్నాడు.

### విరూపణ్ణ కులదైవం వీరభద్రస్వామి

లేపాక్షి ఆలయంను నిర్మించినది విరుపణ్ణ, వీరుణ్ణలు, వీరభద్ర స్వామి వీరికి కులదైవం . గర్భగుడి పైకప్పులో సుమారు 24 అడుగుల పొడువు. 14 అడుగుల వెడెల్పుతో ధీరభ ద్రస్వామి వర్ణచిత్ర ముసు చిత్రీకరించారు. ఈ వర్ణ చిత్రము భారత దేశంలోనే పెద్ద చిత్రముగా పేరుగాం చినది. ఒక ప్రక్క విరుపణ్ణ మరో ప్రక్క విరుపణ్ణ చార్యపు త్రులలు తెలుస్తుంది.

### ఒకే రాతిపై చెక్కిన ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం

ఒక పెద్ద బండపై ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహంను చెక్కడం చూస్తే చూసిన పర్యాటకులు, భక్తులు ఆశ్చర్యచకితులవుతున్నారు. ఈ సర్పము మూడు చుట్టలతో ఏడు పడగలతో, చుట్టలపై మద్యన శివలింగంతో యాత్రి కులను ఆకర్షిస్తుంది. పూజించినట్టుగా చూపించారు.

### స్తంభంలో వెలిసిన దుర్గాదేవి

దుర్గాదేవి విగ్రహము ఒక స్తంభంలో చెక్కబడినది. శిల్పులు ఈ శిల్ప మును మలచు సమయంలో దుర్గాదేవి భక్తులపై ఆవాహనమై నేను ఈ స్తంభంలో ఉందునని. నాకే నిత్య ప్రజలు ఆరాధనలు జరిపిం చమని కోరిందని భక్తుల నోట ప్రతీతి. స్తందంలో వున్న దుర్గాదేవి.

### మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దాం..

### - ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్



పర్యాటక కేంద్రమైన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం నందు ఈనెల 25 నుంచి మార్చి 1వ తేది వరకు జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను అందరం కలిసి సమన్వయంతో విజయవంతం చేద్దా మని ఆలయ కమిటి చైర్మన్ కరణం రమా నందన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతు ఈనెల 26వ తేది రాత్రి మహాశివరాత్రి సంద ర్భంగా రాత్రి 8 గంటల నుండి తెల్లవారు 5 గంటల వరకు సినీ గాయనీ, గాయలకుచే సంగీత కచేరిలు, వినోద కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. 27వ తేదిన జరిగే బ్రహ్మరథోత్సవం సందర్భంగా మద్యాహ్నం 12 గంటలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు ఆలయం వద్దకు చేరుకోవాలని తెలిపారు. . అదేవిధంగా 28వ తేది రాత్రికి ముత్యాల పల్లకి ఊరేగింపు సందర్భంగా ముత్యా లపల్లకి సేవ, కీలు గుర్రాలు ప్రదర్శన, పూజా కైంకర్యములు జరుగుతాయని తెలిపారు.



# ఆంధ్రప్రదేశ్‌కు 5 సంస్థలు రూ.2 వేల కోట్ల పెట్టుబడులు

**-త్వరలోనే ఆయా సంస్థలతో ఒప్పందాలు**
**-పరిశ్రమల స్థాపనతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు**
**-మరిన్ని సంస్థలతో ఫలప్రదంగా ముగిసిన చర్చలు**
**-చంద్రబాబు బ్రాండ్ తో ఏపీకి పెట్టుబడుదారుల క్యూ**
**-త్వరలో ఆంధ్రలోనూ పెట్టుబడిదారుల సదస్సు - మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల స్థాపన 5 సంస్థలు ముందుకొచ్చాయని, చేనేత రంగంలో రూ. 2 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ వెల్లడించారు. త్వరలో ఆ సంస్థలతో ఎంవోయూలు చేసుకోబోతున్నామని, ఆయా కంపెనీల ఏర్పాటుతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ భారత్ టెక్స్-2025 ఎగ్జిబిషన్ లో మంత్రి సవిత రెండో రోజు సోమవారం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న పలువురు దేశ, విదేశ పెట్టుబడుదారులతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి, చేనేత రంగంలో అవకాశాలు గురించి వివరించారు. అడ్వాన్స్ టెక్స్ టైల్స్ అసోసియేషన్, ఐటీఎంఎఫ్, మాస్కో ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ సహా మరో రెండు సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుడులు పెట్టడానికి సుముఖం వ్యక్తం చేశారు. త్వరలో మరిన్ని ఎంవోయూ కుదుర్చుకోనున్నామని మంత్రి వెల్లడించారు.

చంద్రబాబు బ్రాండ్ తో పెట్టుబడుల వెల్లువ : అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. న్యూఢిల్లీలో ఈ నెల 14వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ విజయవంతమైందన్నారు. 126 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారన్నారు. భారత్ టెక్స్ వల్ల చేనేత రంగంలో పెట్టుబడులకు, చేనేత వస్త్రాల మార్కెటింగ్ కొత్త అవకాశాలు లభించాయన్నారు. చంద్రబాబే ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ అని, ఆయన పాలనాదక్షతపై నమ్మకంతో ఎందరో పెట్టుబడుదారులు ఏపీలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారన్నారు. వన్ డిస్ట్రిక్-వన్ ప్రొడక్ట్ కింద రాష్ట్రంలో 35 హ్యాండ్స్ క్రాఫ్ట్ కు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు లభించిందని మంత్రి సవిత వెల్లడించారు. అంతకుముందు కేంద్ర చేనేత, జౌళి శాఖ కార్యదర్శి బీనాను మంత్రి సవిత కలిసి పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రమందించారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు, నేతన్నలకు అండగా నిలవాలని కోరారు. సర్వశిక్ష అభియాన్ లో చేనేత దుస్తులు వాడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యదర్శి బీనా దృష్టి తీసుకెళ్లారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. భారత్ టెక్స్ సందర్భంగా వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన స్టాళ్లను మంత్రి సవిత సందర్శించారు. ఆయా రాష్ట్రాలు, దేశాల సంప్రదాయలకు అనుగుణంగా తయారైన దుస్తులను పరిశీలించారు. వాటి నాణ్యత, తయారీ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఏపీ భవన్ లో నిర్వహిస్తున్న చేనేత ఎగ్జిబిషన్ ను మంత్రి సందర్శించారు. అమ్మకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం

**-నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట నిరసన**
**-ఆరోగ్యశ్రీ పేరుతో బూటకం చేస్తున్నారు**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని సంగమేశ్వర సర్కిల్ వద్ద ఉన్న ప్రైవేటు ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం నిర్వహించారు. బుక్కరాయసముద్రం మండలం లోని సిద్ధలాపురం గ్రామానికి చెందిన మహిళకు ఆరోగ్యశ్రీ పేరుతో వైద్యం అందిస్తున్నామని చెప్పి ఆమెను మోసం చేసి దానికి సంబంధించిన డబ్బులను పట్టించుకున్న ప్రైవేటు ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆసుపత్రి ఎదుట ఉన్న రోడ్డుపై బైఠాయించి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పిన సదరు ప్రైవేటు ఆసుపత్రి ఆరోగ్యశ్రీ వర్తించలేదని డబ్బులు చెల్లించాలని చెప్పడం దౌర్భాగ్యం అని వారు మండిపడ్డారు. ఇలా పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు అడ్వకేట్ హరి తదితరులు పాల్గొన్నారు.

# సుంకర రమేష్‌కు శ్రీకృష్ణదేవరాయ ప్రతిభ పురస్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ నగరానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, రాయల్ యూత్ సొసైటీ ప్రతినిధి సుంకర రమేష్ కు శ్రీకృష్ణదేవరాయ ప్రతిభ పురస్కారం దక్కింది. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక సభలో సుంకర రమేష్ ఈ అవార్డును అందుకున్నారు. సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు ఎం.జి. బాలాజీ, ప్రైడ్ ఇండియా కల్చరర్స్ సిఈఓ డాక్టర్ కోలా వెంకటేశ్వరరావుల సంయుక్త ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అయోధ్య రామునికి నాట్య నీరాజనం, శ్రీకృష్ణదేవరాయ జయంతి ప్రతిభ పురస్కారోత్సవం, గురుపూజోత్సవం, భారతీయ నృత్యంపై అంతర్జాతీయ స్థాయి సదస్సు ఈనెల 15, 16 తేదీలలో వైభవంగా సాగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. సుంకర రమేష్‌గత 15 సంవత్సరాల గా సేవారంగంలో రాయల్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రాయల్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవలలో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, పేదలకు నిత్యవసరాల సరుకుల పంపిణీ, సామాజిక అంశాలపై చైతన్య సదస్సుల నిర్వహణ కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. సాహిత్యం, కళలు, సమాజసేవా రంగాల్లో విద్యార్థులు, యువతను ప్రోత్సహిస్తున్న సుంకర రమేష్ కృషి అభినందనీయమన్నారు. అనంతపురం అర్బన్ సహకార బ్యాంక్ డైరెక్టర్ గా విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. శ్రీకృష్ణదేవరాయ ప్రతిభా పురస్కారం రమేష్ ఎంపికవడం పట్ల రాయల్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు , అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె .ఎల్. మురళీధర్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి భరత్,అనంతపురం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు భూమిపుత్ర దినపత్రిక సంపాదకులు సాకే శ్రీహరి మూర్తి, సాహిత్య భారతి, డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## రేపటి నుంచి అంగన్వాడీలకు శిక్షణ తరగతులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని అంగన్వాడీ వర్కర్లకు ఈ నెల 18 నుంచి 25 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జ్ఞానజ్యోతి - 120 రోజుల శిక్షణలో భాగంగా ఈ నెల 18, 19, 20 తేదీల్లో గోరంట్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఆ తరువాత తిరిగి 22, 24, 25వ తేదీల్లోనూ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. అంగన్వాడీ వర్కర్లందరూ తప్పక హాజరు కావాలని ఆమె ఆదేశించారు. ఈ శిక్షణ ప్రథం వారి సహకారంతో సమగ్ర శిక్ష వారు నిర్వహిస్తున్నారు. అందువలన గోరంట్ల మండల ఎంఈఓ గోపాల్ అన్ని ఏర్పాట్లు పరిశీలించారు. అంగన్వాడీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, అంగన్వాడి వర్కర్లు ఎవరూ గైర్హాజరు కాకూడదని సోమందేపల్లి సిడిపిఓ రాజేశ్వరి, ఏ సి డి పి ఓ గీతాబాయి తెలిపారు. మధ్యాహ్నం భోజనంతో పాటు టీ, స్నాక్స్ ఉంటాయని ఆమె తెలిపారు.

## ‘ముదిగుబ్బ ఎంపీపీ భూ వివాదంతో మంత్రికి సంబంధంలేదు’

**-మంత్రి అనుచరుడు అంటూ వస్తున్న ఆరోపణలు అవాస్తవం**
**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మంత్రి సత్య కుమార్ కు ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ భూ వివాదానికి సంబంధం లేదని, మంత్రి సత్య కుమార్ యాదవ్ అనుచరుడు దందా అంటూ ఓ ప్రధాన పత్రికల్లో వార్తలు వ్రాయడం పై శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి యం శేఖర్ తీవ్రంగా ఖండించారు. గత 5, 6 సంవత్సరాల క్రితం కియా ఫ్యాక్టరీ దగ్గర ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ కు సంబంధించిన భూ వివాదం నడుస్తోందన్నారు, దీనికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఎలాంటి సంబంధం లేధని, బీజేపీ ఓ క్రమశిక్షణతో కూడిన పార్టీ అని, దందాలు, దౌర్జన్యాలు లాంటి పనులు పార్టీ పేరు ఎవరు చెప్పి చేసినా క్షమించేది లేదని స్పష్టం చేశారు. జరిగే ప్రతి దానికి మంత్రిపై, బిజెపి పై బురద చల్లడం మంచిది కాదన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జీవితంలో ఏ వ్యక్తికైనా ఏమిచ్చినా ఇంకా కావాలని ఆశ ఉంటుంది అదే కడుపునిండా నింపుకొంటే ఏ ఆశ లేకుండా చాలు అనే పదం అన్నదా నం లోనే ఉంటుందని అందు కోసమే అన్ని దానాల్లోకెల్లా అన్నదా నమే మిన్న అని శివ స్వాములకు అన్నదా నం చేసిన పెనుకొండ లాయర్ భాస్కర్ రెడ్డి, (ఏ జి పి) కృష్ణవేణమ్మ, మాస్టర్ వీవర్ డి.సి వెంకటేశులు, డీ.సి వరలక్ష్మి, సన్స్ పేర్కొన్నారు. సోమవారం శివనగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శివ స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డిసి అశోక్ కుటుంబ సభ్యులు, మాస్టర్ వీవర్ డిసి మారుతి కుటుంబ సభ్యులు, నవీన్, జాకీర్, వెంకటేష్, శివ స్వాములు పెద్ద ఎత్తున ఉన్నారు.

## నేడు రామగిరి, చెన్నే కొత్తపల్లిలో విద్యుత్ అంతరాయం

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి, చెన్నై కొత్త పల్లెలో నేడు విద్యుత్ అంతరాయం ఉండబోతుందని మండల రైతులు, విద్యుత్ డిఇ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండలంలోని వినియోగదారులకు తెలియచేయడం ఏమనగా,220 కేవీ రామగిరి విద్యుత్ కేంద్రం నందు, నిర్మాణం పనుల వలన రేపు అనగా, 18 వ తేదీన, ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 2-30 గంటల వరకు రామగిరి 220 కే వి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునుకావున రామగిరి మరియు చెన్నేకొత్తపల్లి మండల వినియోగదారులు సహకరించాలని కోరుచున్నాము.

## హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**రొద్ధం, మేజర్ న్యూస్ :** హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై నరేంద్ర ద్విచక్ర వాహనదారులకు సూచించారు. సోమవారం ఆర్ మరపల్లి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెంట్ ఎందుకు వేసుకోలేదని ప్రశ్నించారు. ఫోన్లకు కవర్లు వేస్తారు, కాళ్లకు చెప్పులు వేస్తారు, తలకు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తారని దండించారు. పరిమితికి మించి వాహనాలు నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి నిర్మల జ్యోతి

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**- పది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధనకు కృషి చేయాలి**



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : మరో నెల రోజుల్లో 10వ తరగతి పరీక్షలు రానున్నాయని, పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్లకు బిసి వెల్ఫేర్ జిల్లా అధికారిని నిర్మల జ్యోతి ఆదేశించారు. సోమవారం కదిరి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ఆపై పట్టణంలోని బీసీ వెల్ఫేర్ డివిజన్ కార్యాలయంతో పాటు బాలుర గృహాన్ని జిల్లా అధికారిని నిర్మల జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. తని ఖీలో డివిజన్ కార్యాలయం తో పాటు అక్కడ ఏర్పాటు చేసిన వసతి గృహాన్ని పరిశీలిం చారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపా యలతో పాటు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని సూచిం చారు. ఆపై విద్యార్థుల కోసమే నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని సైతం జిల్లా అధికారిని పరిశీలించడం జరి గింది. ప్రభుత్వం విద్యార్థుల విద్యా భివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తోందని, వారిని సొంత పిల్లల్లాగా ఆదరించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత వార్డెన్లపై ఉందన్నారు. ఈ సందర్భంగానే రికార్డులు పరిశీవిద్యా ర్థులకు విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు బోధన సైతం టీవీ ద్వారా పరిశీలించడం జరిగింది. విద్యార్థుల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లను సైతం పరిశీలించారు. సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని మీరు సైతం అలాగే నడుచుకోవాలని బీసీ వెల్ఫేర్ డివిజనల్ అధికారి బాలాజీ, హాస్టల్ వార్డెన్లకు ఆదేశించడం జరిగింది. కార్య క్రమంలో హాస్టల్ వార్డెన్ జయరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



అగళి మేజర్ న్యూస్: రొళ్ల మండలం దొమ్మరహట్టి గ్రామం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి 5 వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మైలారప్ప తెలిపారు. ఇంగ్లీషు మీడియంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఏపీ బిఆర్ఏజిసిఈటి. ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అనే సైట్ లో కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని, చివరి తేదీ మార్చి 6 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు 4వ తరగతి చదువుతూ ఉండాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివిన వారు కూడా అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎస్సీ విద్యార్థులకు 70 సీట్లు, ఎస్టి విద్యార్థులకు 5 సీట్లు, బీసీ విద్యార్థులకు 4 సీట్లు,ఓసి విద్యార్థులకు ఒక సీటు మొత్తం 80 సీట్లు కలవని ఆయన తెలిపారు. అగళి మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మైలారప్ప తెలిపారు.

## కంది పంట దగ్ధం : రూ.లక్షకు పైగా ఆస్తి నష్టం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిరిగారిపల్లిలో సోమవారం ఉదయం చెల రేగిన మంటల కారణంగా వట్టిపల్లి నరసయ్య శాస్త్రి అనే రైతుకు చెందిన ఐదు ఎకరాలలో కంది పంట ఖాళీ బూడిదయింది. దీనితో లక్ష రూపాయలు పైగా రైతు నష్టపోయాడు. బాధిత రైతు నరసయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సిరగారిపల్లి లో తనకు గల 10 ఎకరాలలో కంది పంట సాగు చేయడం జరిగిందని, ప్రస్తుతం కోతకు వచ్చిన దశలో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు కారణంగా ఐదు ఎక రాలకు పైగా సాగులో ఉన్న కంది పంట కాలి బూడిద అయిందన్నారు. సమాచారం అందుకున్న మండల తెలుగుదేశం కన్వీనర్ కరణం ప్రభాకర్, బాబి, సిరగారిపల్లి రవీంద్ర, ఐ టీడీపీ రాజు, శేఖర రైతున్న పరామర్శించి ప్రభుత్వం నుండి ఆర్థికంగా సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## యూపీహెచ్ఎస్సి తనిఖీ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని రాజీ వ్ గాంధీ నగర్ లో ఉన్న యు పి హెచ్ సి కేంద్రాన్ని జిల్లా ఆర్ బి ఎస్ కే



ప్రోగ్రాం అధికా రిని డాక్టర్ నివేదిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని హాజరు పట్టికను , రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ సి డి-సిడి 3.0ను సర్వే పక్కాగా సాగాలని ఆదేశించారు. ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం స్మశానంపేటలోని ఎంపీ యూపీ స్కూల్తనిఖీ చేశారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేయ డం జరిగింది. కార్యక్రమంలో యూపీహెచ్ఎస్సి డాక్టర్ లిఖిత్ రెడ్డి, హెచ్ఎం వీరనారమ్మ, హలో ఎన్టిపిసి శకంత కమని, సిఓ వనజ, డిఇఓ కిరణ్ ,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధే అజెండా - గుంతకల్లు ఎమ్మెల్యే

పామిడి, మేజర్ న్యూస్ : పామిడి, గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధే అజెండాగా పాలన సాగిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని కూర గాయల మార్కెట్, ట్రాన్స్ఫార్మర్, సీసీ రోడ్లను సోమవారం టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణస్వామిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా గాయత్రి కాలనీ, గుప్తాకాలనీ ప్రజలకు లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ను ప్రారంభించారు. పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ను ప్రారంభించారు. భోగేశ్వరస్వామి ఆలయం సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... కూరగాయల మార్కెట్ ఓపెనింగ్ వల్ల బీసీసీ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం కలుగదని ఆయన అభిప్రాయపడ్డారు. పామిడి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో అభివృద్ధి ఉరకలేస్తోదన్నారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా అభివృద్ధిలో ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే ఇది సాధ్యమన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఈఓ గోపాల్, సచివాలయ సిబ్బంది లతెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవ కుమార్, తలారి మస్తానప్ప, జయకుమార్, నాయకులు ఆనంద్, బొమ్మా మోహన్ కృష్ణ, మాలిక్, శివ, బాబా, రఫీ, ఖాదర్ పేట . సోమనాథ్ రెడ్డి. హరి, సుదర్శన్ బాబు, టిడిపి నాయకులు కార్యకర్త పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

**- కనుల పండువలా స్వామివారి కల్యాణోత్సవం**

హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ( శ్రీనివాస టాకీస్ వెనుక భాగాన) వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 21 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి మూల విరాట్ కి అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సుప్రభాత సేవ,ధ్వజారోహణ, ప్రాకారోత్సవం, కలశ స్థాపన, గణపతి పూజ, సుబ్రహ్మణ్య పూజ,సుదర్శన హోమం, యాగశాల,బలిహరణ, పూర్ణాహుతి హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పూలతో అలంకరించి పెళ్లి పీఠం పై అధిరోహించారు. అశేష జన సందోహం నడుమ ప్రముఖ వేద పండితుడు సునీల్ శర్మ, అర్చకులు వేద మంత్రోచరణతో హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా స్వామివారికి కళ్యాణోత్సవం గావించారు.సునీల్ శర్మ వేద మంత్రోచనంతో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువుగా సాగింది. రెండు రోజులపాటు నిర్వహించిన ఆలయ



వార్షికోత్సవ కార్యక్రమంలో పలువురు భక్తాదులో పాల్గొని స్వామివారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు సతీష్ కుమార్, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పిఆర్ ఆర్ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ ఎస్ పి ఆంజనేయులు, ట్రెజరర్ ఎంఎస్ఎస్ ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్హెచ్ఓ

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిని ఫైరోజా బేగం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మందులు నిల్వ, టీకాలను ల్యాబ్ ను పరిశీలించారు. సిబ్బంది ఆస్పత్రికి వచ్చిన రోగులను మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారితో విలేకరులు మాట్లాడుతూ స్థానికంగా కుటుంబ ఆపరేషన్లు చేయించాలని ఇక్కడ ల్యాబ్ టెక్నీషియన్ లేక కొంత ఇబ్బందులకు గురవుతున్నారని నైట్ బ్యాచ్మెన్ లేరని ఆమె దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జిల్లా వైద్యాధికారి కుటుంబ ఆపరేషన్ కొరకు స్థానికంగా ఉన్న వైద్య అధికారికి శిక్షణ ఇప్పించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ల్యాబ్ టెక్నీషియన్ నైట్ వాచ్మెన్ కూడా ప్రభుత్వానికి నివేదికల పంపి త్వరలో వాటిని కూడా పరిష్కరిస్తామని తెలిపారు.స్థానిక సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత ఆస్పత్రిలో శుభ్రతపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి తనిఖీ చేసిన



విద్యాధికారి ఫార్మసిస్ట్ గదిని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సలహా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ నాగేంద్ర నాయక్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, వైద్యాధికారులు అల్తాఫ్, ఆశ్రిత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అనంత బాలోత్సవంలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని లలిత కళా పరిషత్ హాల్లో ఇటివల నిర్వహించిన అనంత బాలోత్సవం 2025 పిల్లల పండుగ -5లో అనంతపురము రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులోని పిల్లిగుండ్ల కాలనీలో ఉన్న సెయింట్స్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సెల్వా మేరీ తెలియజేశారు. మూడు రోజుల పాటు జరిగిన బాలోత్సవంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థులు తమ నైపుణ్యంతో ప్రత్యేకతను చాటుకుని ప్రముఖలచే బహుమతులు, ప్రశంసలు పొంది పాఠశాలకు మంచి చేరుకు తీసుకువచ్చారని ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ అభినందించారు. మా పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, క్రమశిక్షణను



అలవార్చుకునేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరింత పోటిల్లో పాల్గొని సత్తా చాటాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ : కలెక్టర్

**– అధికారులు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపాలి – ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**– డివిజన్ స్థాయి పబ్లిక్ గ్రీవెన్స్ డేలో 420 అర్జీలు స్వీకరించాం : కలెక్టర్ టీఎస్ చేతన్**

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్టు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలో కదిరి ఆర్టీవో ఎన్ వి ఎస్ శర్మ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి, డిపిఓ సమత, జిల్లా అధికారులు హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి మానవతా దృక్పథంతో వ్యవహారించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 420 వినతులు వచ్చాయి. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పత్రిక సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు మరింత వేగవంతం చేసే ఉద్దేశ్యంతో ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో






రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.వచ్చిన వినతలను ఆన్లైన్లో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో చాలావరకు భూ సమస్యలు పై రెవిన్యూ, రీసర్వే అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని మండలాల ప్రజలు ఎక్కువగా భూ సమస్యలపైనే విన్నవించారు. పించన్లు, ఇంటి పట్టాలు ఇంటి స్థలాల కోసం జిల్లా కలెక్టర్కు నియోజకవర్గంలోని పలువురు వినతులు అందజేసినట్లు కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, బీసీ వెల్ఫేర్ స్థానిక సంక్షేమ శాఖ అధికారిని నిర్మల జ్యోతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పిడి వెంకటర మణారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయి, ఉమ్మడి జిల్లా డిప్యూ టీ సీఈవో వెంకట సుబ్బయ్య, ఎల్ డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్య శాఖ చంద్రశేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ ,టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్సి ఈ మల్లికా ర్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, స్కిల్ డెవల ప్మెంట్ అధికారి హరి కిరణ్, ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బిఎస్ సి ఈ సంజీ వయ్య, అధికారులు పాల్గొన్నారు.

# కియా,హంద్రీ నీవా ప్రాజెక్టులు సత్యసాయి జిల్లాకు వరం

**– గత ఐదేళ్ల జగన్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకంపల్లి వద్ద రూ. 425 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పనుల్లో బాగా వేగం పుంజుకు న్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా కరువు ప్రాంత మైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు తీసుకురావడానికీ తొలి అధ్యుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా గొల్లపల్లి ప్రాజెక్టు నీళ్లు రావడం వల్లనే కియా లాంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. కియా, హంద్రీ




నీవా ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరమన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదని దీనివల్ల 1 టిఎంసి నీరు పొదుపు అవుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువుల తో పాటు రెండు రిజర్వాయర్లు నింపడానికి కాలువల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు దీనివల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మాస పుత్రిక అని అభివర్ణించారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అపర భగీరథుడు అని అన్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు రాకతో ఈరోజు అనంతపురం సత్యసాయి జిల్లాల్లో అంతర్జాతీయ పరిశ్రమలు వచ్చాయంటే హంద్రీ నీవా ప్రాజెక్టే కారణమన్నారు. అందుకు ప్రధాన ఆద్యుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ,బిఆర్ఎస్ డైరెక్టర్ పూర్ణ ప్రసాద్ ప్రతినిధులు వెంకట్రావు మంజునాథ్, స్థానిక ఆర్డిఓ సువర్ణ ,ఇరిగేషన్ ఎస్ ఈ స్వరూప్ , డి.ఎస్.పి విజయ్ కుమార్ ఇరిగేషన్ ఈఈ మురళి , డి ఈ లు రేణుక వేణుగోపాల్ రెడ్డి ప్రసాద్ రావు ఏఈలు శ్రీకాంత్ రెడ్డి షబానా మధు లక్ష్మీపతి హాథిరాం , మండల కన్వీనర్ మల్లి రెడ్డి టిడిపి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , టిడిపి నాయకులు గంగాధర్ వెంకటనారాయణ రెడ్డి సుబ్బారెడ్డి బాలు , యశోద , లావణ్య ,మంజు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవజనులు షాలేమ్ రాజు కుటుంబానికి ఆర్థిక సాయం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రంలో దైవజనులు షాలేమ్ రాజు జ్ఞాపకార్థ కూడిక సోమవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు వాక్య పరిచర్య జరిగించారు. పాస్టర్ మార్క్, బిషప్ వాసు అనిల్ కాంత్, పాస్టర్ వి మనషే, పాస్టర్ జి ఆర్ ఆనంద్, పాస్టర్ వైపి బాబు విడువబడిన కుటుంబ సభ్యులు కుమారుడు, కుమార్తె ఆదరణ కొరకు



ప్రార్థించారు. ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు పాస్టర్. పి మార్క్, పాస్టర్. జి ఆర్ ఆనంద్, పాస్టర్. మనషే, అసోసియేషన్ గౌరవ సలహా దారులు బిషప్, వాసు అనిల్ కాంత్ , పాస్టర్. వై. పి. బాబు, గుత్తి పాస్టర్స్ అసోసియేషన్ నుం డి పాస్టర్ అబ్రహాం, పాస్ట ర్. యాకోబు, పాస్టర్ సాల్మన్, సంఘ కాపరులు, క్రైస్తవ నాయకులు సంఘ సభ్యులు అసోసియేషన్ తరపున కుటుంబానికి రూ. 15,000 అందజేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి



## అశ్వత్థంలో పెరిగిన హుండీ ఆదాయం

**– మొత్తం రూ. 13,34,382**

తాడిపత్రి మేజర్ న్యూస్: పప్పురు మండలంలోని అశ్వత్థ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 3వ ఆదివారం జరిగిన బ్రహ్మోత్సవంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎండోమెంట్ అధికారులు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని జరిపారు. హుండీ లెక్కింపులో భాగంగా ఆదాయం మొత్తం రూ.13,34,382 వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీఘ దర్శనం టికెట్ల ద్వారా రూ. 2,36,000 , తలనీల ద్వారా రూ. 34,025 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.గతంతో పోల్చుకుంటే 3 వారం స్వామివారి హుండీ ఆదాయం పెరిగినట్లు ఈ.ఓ తెలిపారు.

## గౌరి గానిపల్లిలో మహిళపై అత్యాచారం

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని మానేపల్లి పంచాయతీ పరిధిలోని గౌరిగా నపల్లి గ్రామంలో ఓ మహిళపై అత్యా చారం జరిగినట్టు యస్ఐ నరేంద్ర తెలిపారు. ఎస్సై తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గౌరిగా నపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ ( 26)తో పాటు అదే గ్రామానికి చెందిన అశోక్, వెంకటేశులు కలిసి ఎప్పటిలాగే ఆదివారం రాత్రి అశోక్ ఇంటి వద్దకు వెళ్లి ముగ్గురు కలిసి మద్యం సేవించారు. మద్యం సేవించిన అనంతరం మద్యం మత్తులో వున్న వెంకటేష్, అశోక్ లు కలిసి ఆ మహిళపై అత్యాచారం కు పాల్పడినట్టు తెలిపారు. సోమవారం ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు భాగంగా ముద్దాయి లను తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## శ్రీ సామ్రాజుల కొండ అక్కమ్మగార్లకు ప్రత్యేక పూజలు

**– వెండి గొడుగులు అమ్మవారికి ఆందజేసిన ఉపాధ్యాయుడు బాబు**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం కేంద్రం లోనీ అల్లాపల్లి గ్రామ పంచాయతి గౌనిపల్లి గ్రామసమీపంలో ఉన్న శ్రీ సామ్రాజుల అక్క మ్మా దేవతలకు నిర్వహించారు. మాఘమాసం లో గౌనిపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం బాబాసాహెబ్ పల్లి ఉపాధ్యాయుడు బాబు ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రూ.15 వేలు విలువ గల వెండి గొడుగులు ఆలయ పూజారి పెద్ద నారాయణ అందజేశారు.

## దళితులను అవమానించిన రమేష్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి

**– మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్. శ్రీనివాసులు**



తాడిపత్రి మేజర్ న్యూస్ : దళితులను అవమానించిన వైయస్సార్సీపి రమేష్ రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి అని సోమవారం తాడి పత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్. శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ను ఎస్సై గౌస్ బాషా కు వివరించారు.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ కులానికి చెందిన గోపాల్, రామంజి అనే ఇద్దరు వ్యక్తులను వైయస్సార్సీపి కొనుదుల రమేష్ రెడ్డి కుల వివక్ష చూపి దుర్భాషలాడాడని ఆయనపై వెంటనే చర్యలు తీసుకుని ఎస్సీ, ఎస్టీ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఉన్నతాధికారి ఆదేశాల మేరకే వారు విధులు నిర్వహించడం జరిగిందని, ఈ విషయాన్ని ఆయన గమనించకుండా నోటికి వచ్చినట్లు దళితుల అవమానించే విధంగా మాట్లాడడం జరిగిందని ఎస్సై గౌస్ బాషా కు ఆయన వివరించారు. ఈ విషయంపై దళితులను అవమానించిన రమేష్ రెడ్డి పై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో దళితులం తా కలిసి స్టేషన్ ముందు ధర్నా చేయడానికి సిద్ధమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి గౌరవ అధ్యక్షులు ఎం పుల్లయ్య. తాడిపత్రి ప్రధాన కార్యదర్శి మూతి సుబ్బయ్య. పట్టణ అధ్యక్షులు హరికృష్ణ. తాడిపత్రి మండల అధ్యక్షులు కొండగోపాల్ పాల్గొన్నారు.

## చుక్కల భూముల సమస్య పరిష్కరించాలి

**– గ్రీవెన్స్‌లో సిపిఐ నాయకుల ఫిర్యాదు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : 22– ఎ నిషేధిత జాబి తాలో ఉన్న పాత పట్టా భూములను, క్రయ విక్రయాలకు అనుమతి ఇస్తూ నిషేధిత జాబితా నుంచి సంబంధిత భూములను తొలగించాలని సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లా డుతూ సుమారు దశాబ్ద కాలంగా భూములను నిషేధిత జాబితాలో ఉంచడం వలన సన్న,చిన్న కారు రైతులు, స్థిరాస్తి రంగ వ్యాపారులు, తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నా రన్నారు. విక్రయించు కోవడానికి అవకాశం లేకపోవడంతో చిన్నా సన్నకారు రైతులు అప్పుల ఊపులో కూరుకుపోతున్నారన్నారు. పట్టణ పోల మేరులలో స్థిరాస్థి రంగా అభివృద్ధి కుంటు పడిందని తద్వారా వేలాది మేస్త్రీ లు కూలీలు జీవనోపాధి కోల్పోయా రన్నారు. నూతన కూటమి ప్రభుత్వం 22 ఏ లో ఉన్న నిషేధిత భూములను తొలగిస్తా మంటూ ప్రకటిస్తున్న దానిని కాలపరిమితిని పెంచుకుంటూ పోతున్నారని తక్షణమే నిషేధి జాబితా జాబితా నుండి భూములు తొలగించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పయ్య, నాయుడు, చిన్నప్ప, వెంకట్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

కదిరి, మేజర్ న్యూస్: అంగన్వాడీ కార్యక ర్తలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెం టర్లను మెయిన్ సెంటర్లుగా, మారుస్తూ జిఓ ఇవ్వాలని కోరుతూ సోమవారం కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ముందు కార్యకర్తలు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహాబున్నిసా, సిఐ టియు నాయకులు బాబ్ జాన్, ముస్తాక్ అలీ ఖాన్, అంగన్వాడి యూనియన్ నాయ కులు హాజరయ్యారు. పేద గర్భిణీలు, బాలిం తలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్క ర్లు, అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తు న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగ న్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వా డీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు



42 రోజుల పాటు చారి త్రాత్మక సమ్మె నిర్వహించామన్నారు. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వా డీలకు 2024 జూలై లో వేతనాలు పెంచు తాము, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సీడీపీఓ రాధికకి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమం లో నాయకులు బాబ్జాన్, అంగన్వాడిలు పాల్గొన్నారు.

# కామన్ పీజీ సెట్‌ను రద్దు చేయాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు పీజీ సెట్ ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమే అని అన్నారు. 2021 సంవత్సరం ముందు పీజీ సెట్ ల నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించే వారని 2021 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారు. ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం వలన 2021 నుండి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో 30% నుండి 40% అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ విద్యార్థులు లేక ఖాళీ ప్రదేశాలుగా మారుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల హామీల లో భాగంగా నారా లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి ఏ యూనివర్సిటీకి యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఇటీవల ఉన్నత విద్యామండలి విడుదల చేసిన వివిధ కోర్సులకు సంబంధించిన ప్రదేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ లో పీజీ సెట్ పాత పద్ధతిలో ఉమ్మడిగానే ఉందని ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ సెట్ నిర్వహించుకోవడానికి అవకాశం లేదని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ




ఉన్నత విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కూడిన నూతన జాతీయ విద్యా విధానాన్నే కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం ద్వారా 50% శాతం పైగా డిపార్ట్మెంట్లల్లో అడ్మిషన్స్ లేక ఉన్న సందర్భంలో మళ్ళీ కామన్ పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విశ్వావిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలనీ తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహా మూర్తి , జిల్లా సహాయ కార్యదర్శి సాయి గౌతమ్ , జిల్లా నాయకులు పవన్,హరి,వినోద్ , మహేష్ నాయక్ ,నితిన్ ,హరీష్ పాల్గొన్నారు.

## నా భూమిని కాజేయాలని చూస్తున్నారు..

**– రక్షణ కల్పించాలని డయల్ 100కు ఫోన్ చేస్తే.. మాపైనే కేసు పెట్టారు..**
**– కియా ఫ్యాక్టరీ వద్ద జరిగిన గొడవ.. పల్లె సృష్టించిన హైడ్రామా..**
**– మంత్రి అనుచరులపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం..**
**– మీడియా ఎదుట వాపోయిన ఎంపీపీ ఆదినారాయణ**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నా భూమినే కాజేయాలని చూస్తున్నారని, మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుచరులు భూ ఆక్రమణలంటూ వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ముదిగుబ్బ ఎంపీపీ, బీజేపీ నేత ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. పెనుకొండ సమీపంలోని కియా ఫ్యాక్టరీ వద్ద ఆదివారం జరిగిన గొడవ.. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సృష్టించిన హైడ్రామా అని అభివర్ణించారు. సోమవారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఎంపీపీ ఆదినారాయణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో తాను, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి 250 ఎకరాల భూములు కొనుగోలు చేశామన్నారు. ఆ తర్వాత ఎవరి భూమి వారు వాటా ప్రకారం తీసుకున్నామన్నారు. కానీ పల్లె రఘునాథరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి వారి భూములను అమ్మిన తర్వాత ప్రభాకర్ సీన్‌లోకి వచ్చారన్నారు. ఆయన నా భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, దీనికి పల్లె రఘునాథరెడ్డి ప్రోద్బలం ఉందన్నారు. ఈ భూమి వివాదంలోకి మంత్రిని ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కొన్ని పత్రికల్లో, ఛానళ్లలో మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుచరుడి భూ దందా అంటూ ప్రచురించడం బాధాకరమన్నారు. కానీ మంత్రి సత్యకుమార్ వచ్చి 9 నెలలు అవుతోందన్నారు. ఈ భూమి వివాదం తనకు, పల్లె రఘునాథరెడ్డికి ఏడేళ్లుగా సాగుతోందని స్పష్టం చేశారు. ఈ వివాదంపై పలుమార్లు కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. ఆదివారం (16న) జరిగిన సంఘటనలో కూడా అక్కడ ఎవరూ పేదలు లేరన్నారు. నా భూమిని ఆక్రమించి పనులు చేస్తున్నారని, అడ్డుకుంటే వారే వచ్చి దాడులు చేశారని, ఆ తర్వాత మా వాహనాల్లో ఇనుక రాడ్లు, ఇతర ఆయుధాలు వేశారన్నారు. ఒక సినిమాలో సన్నివేశాన్ని చిత్రీకరించారని ఆయన వాపోయారు. తామే డయల్ 100కి కాల్ చేసి రక్షణ కల్పించాలని కోరామని, పోలీసులు కూడా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రోద్బలంతో ఏకపక్షంగా వ్యవహరిస్తూ.. తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

## పులసనూతల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

**– ఆకుల విజయ్ కుమార్ బాబు**

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం పులసలనూతల గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని గ్రామ ప్రజలు ఆకుల విజయ్ కుమార్ బాబు దృష్టికి తీసుకవచ్చారు. సంబంధిత శాఖ అధికారుల బందంతో వెళ్లి పంచాయతీ బోర్లు,నీటి ట్యాంకులు, పైప్ లైన్లను పరిశీలించారు. గ్రామ ప్రజలకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్,ఆర్ డబ్ల్యూయస్ ఎఈ జనార్ధన్,ఈఓఆర్డీ శైలజ రాణి,పంచాయతీ కార్యదర్శి శ్యామల,పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## పాత్రికేయుడిపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్‌కు పాత్రికేయుల వినతి

కదిరి టౌన్, మేజర్ న్యూస్:పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల విలేకరి రామారావు పై దాడి చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాత్రికేయులు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలాల్లో ప్రజాశక్తి దినపత్రిక విలేఖరి రామారావు పై టిడిపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేసి నీ అంత చూస్తానని బెదిరింపులకు పాల్పడడం జరిగిందన్నారు. అతని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రజాశక్తి కదిరి విలేఖరి హరి, సూర్యజిల్లా బ్యూరో ఫరూఖ్, మాధవ, ఏస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జన్ , రాంప్రసాద్ నాయక్ , మహేష్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన




పామిడి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు సోమవారం పామిడిలో నిరసన చేపట్టాయి. స్థానిక నూతన ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ సర్కిల్లో వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దేశాభివృద్ధి చెందేలా కాకుండా తిరోగమనానికి అభివృద్ధి దిశగా బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు మొండిచెయ్యే మిగిలిందన్నారు. దేశంలోని 118 మంది ధనవంతులకు కేంద్ర ప్రభుత్వం రూ. 14.46లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని మండిపడ్డారు. నిత్యం మట్టిలో నలుగు తున్న రైతులకు మాత్రం అన్ని రకాల లోన్లు మాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గుంతకల్లు కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ నాయకులు కే రహీం, సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు సారాభి, చౌడప్ప, మాబు సా తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు



పామిడి, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం, బుధవారం స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాపుల రాయితీ రుణాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తేజోత్స్న సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18న పామిడి పంచాయతీ పరిధిలోని 564మంది దరఖాస్తుదా రులకు, 19న మండలం లోని గ్రామీణ ప్రాంత పంచాయతీ పరిధిలోని 440మంది దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ ఇంటర్వ్యూలకు దరఖా స్తుదారులు బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలతో పాటు విద్యార్హత ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని ఆమె సూచించారు.

## ఎద్దులపల్లిలో ఆధార్ క్యాంపు

పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలోని సచివాలయంలో ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తేజోత్స్న సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 28వ తేదీ వరకూ పదిరోజుల పాటు ఈ ఆధార్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆధార్ కేంద్రంలో 0-5 సంవత్స రాల బాలల ఆధార్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు ఈ ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కమ్యూనిస్టు పార్టీ పరువు తీస్తున్నావు..!

- ఆ పార్టీకి చీడపురుగులా తయారయ్యావ్..!
- పేద ప్రజలపై నీకున్నది.. సేవా దృక్పథం కాదు.. నీ స్వార్థ ప్రయోజనం
- నీ వ్యక్తిగత ఉనికి, మనుగడ కోసమే సిపిఐని అంటిపెట్టుకున్నావ్..
- సిపిఐ కార్యకర్త చిరంజీవి తీరు పట్ల టిడిపి కౌన్సిలర్లు ఫైర్



తాడిపత్రి, మేజర్ న్యూస్: పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు జరిపి తనకంటూ ఒక సైద్ధాంతిక తను కలిగి ఉన్న గొప్ప పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ.. అలాంటి గొప్ప భావజాలం కలిగి ఉన్న పార్టీలో కొనసాగుతూ.. పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని తుంగలో తొక్కి.. కూటమి ప్రభుత్వం పేదలకు కల్పిస్తానన్న మౌలిక సదుపాయాల హామీని నీ స్వార్థం కోసం వినియోగించుకోవడం సరైనది కాదు.. పేద ప్రజలను మభ్యపెట్టడం అంతకన్నా మంచిది కాదు..! అంటూ స్థానిక సిపిఐ కార్యకర్త చిరంజీవిపై టిడిపి కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 8 నెలల క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అర్హులైన పేదలకు నివేశన స్థలాలను కేటాయించనున్నట్లు ఇటీవలే కూటమి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ ప్రకటనను ఆసరాగా చేసుకొని చిరంజీవి పేదలకు తానే ఇళ్ల స్థలాలను కేటాయిస్తున్నట్లుగా భావిస్తూ పట్టణ వ్యాప్తంగా పేదల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమం చేపట్టడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అర్జీదారులతో కలసి మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు సిద్ధమైన నేపథ్యంలో వారు చిరంజీవి తీరును తప్పు పట్టారు. గొప్ప భావజాలం కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ఒక్కటంటే ఒకటి కూడా వంట పట్టించుకోని చిరంజీవి కూటమి ప్రభుత్వ ప్రకటనను తన ఉనికి మనుగడను చాటుకునే ప్రయత్నం చేస్తూ స్వలాభా పేక్షను ఆశిస్తున్నట్లు వారు ఆరోపించారు. అంతేకాకుండా చిరంజీవి పుట్లూరులోని ఆర్డిటి కాలనీలో తన పేరిట బినామీ పేర్లతో స్థలాలను కలిగి ఉన్నారన్నారు. ఇదేనా పేదల పట్ల ఉన్న సేవా భావన అంటూ సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా స్థానికంగా మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి, ఆయన తనయుడు స్థానిక ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డిలు తాడిపత్రి నియోజకవర్గ ప్రజల మౌలిక సదుపా యాల కల్పనకు కట్టుబడి ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని,వారిని కాదని నీవే సొంతంగా పేదలకు ఎలా ఇళ్ల స్థలాలు ఇప్పించగలు గుతావని వారు చిరంజీవిని ఎద్దేవ చేశారు. కమ్యూనిస్టు పార్టీ ముసుగులో పేదలను మభ్యపెట్టడానికి ప్రలోభాలకు గురిచేయాలని చూడొద్దని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మరోసారి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు అబ్దుల్ రెహమాన్, సరస్వతి, మహిళా కౌన్సిలర్లు జింకా లక్ష్మీదేవి, రేష్మ పర్వీన్, విజయ్ కుమార్ షేక్షావలి, మల్లికార్జున, సురేష్ పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి : ఎస్పీకి వినతి



హిందూపురం మేజర్ న్యూస్: గుర్తుతెలియని దుండగులతో తనకు ప్రాణహాని ఉందని వారి నుండి తనకు రక్షణ కల్పించాలని బిజెపి నాయకుడు,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కే.వెంకటా చలపతి జిల్లా ఎస్పీ రత్న కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సోమవారం తన మిత్రులతో కలిసి తాను ఎదుర్కొంటున్న సమస్యలపై పుట్టపర్తి లోని జిల్లా ఎస్పీ రత్న కు వినతి పత్రం ద్వారా తెలియజేసినట్లు కే .వెంకటా చలపతి పేర్కొన్నారు.హిందూపురం పట్టణంలోని డిబి కాలనీలో నివాసముంటున్న ప్రాంతానికి గుర్తుతె లియని వ్యక్తులు విచ్చేసి తనపై దాడి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల రాత్రి వేళలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో విచ్చేసి రేయ్ చలపతి నీ అంతు చూస్తాం రా బయటకంటూ కేకలు వేసారని ఆ అరుపులు విని బయటికి వచ్చి చూడగా వెంటనే ద్విచక్ర వాహనంలో వెళ్లిపోయినట్లు వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. బిజెపి తో పాటు హిందూ సంఘాలలో చాలా చురుగ్గా పాల్గొంటున్నానని ఇది చూసి ఓర్వలేని కొంతమంది దుండగులు తనపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.కొందరి వల్ల తనకు ప్రాణహాని ఉందని గత వారం రోజుల క్రితం హిందూపురం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు.మీరైనా ప్రత్యేక శ్రద్ధ కనపరిచి తనకు రక్షణ కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.

## డబుల్ రిజిస్ట్రేషన్‌తో మోసం చేశారు..

**- జిల్లా ఎస్పీ ని ఆశ్రయించిన బాధితుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని ఓబుల దేవర నగర్ వద్ద ఉన్న రెండు సెంట్లు తన భూమిని డబ్బులు రిజిస్ట్రేషన్ చేసి తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీని కలిసి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బాధితుడు వెల్లడించాడు. 2024 ఏప్రిల్ 25వ తేదీన సర్వే నంబర్ 279-2, ప్లాట్ నెంబర్ 150 అనంతపురం రూరల్ పరిధిలో కే నాగమణి అనే మహిళ తనకు రెండు సెంట్లు భూమిని అమ్మినదని తెలిపాడు. అయితే అదే భూమిని సదరు మహిళ అతను కుమారుడు కే పవన్ కుమార్ కు 2024 డిసెంబర్లో డబుల్ రిజిస్ట్రేషన్ చేసి తనకు మోసం చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ అంశానికి సంబంధించి ఈనెల 10వ తేదీన తాను కొనుగోలు చేసిన భూమిలో ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణం కోసం వెళ్లగా ఈ భూమి డబుల్ రిజిస్ట్రేషన్ అయ్యిందని బ్యాంకు అధికారులు తనకు తెలియజేశారు. దీంతో తాను ఖంగు తిన్నట్లు తెలిపాడు. అనంతరం ఈనెల 11వ తేదీన రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానన్నాడు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన జిల్లా రిజిస్టర్, మరియు డి ఐ జి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. తన పేరు మీద ఉన్న భూమిని సంబంధిత అధికారులు ఎలా మరోసారి రిజిస్ట్రేషన్ చేస్తారని అతను ప్రశ్నించాడు. ఈ అంశం లో సంబంధిత అధికారులతో పాటుగా తనకు భూమిని అమ్మిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని దీంతో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు జరిగిన అన్యాయాన్ని జిల్లా ఎస్పీ చొరవతో పరిష్కరించాలని కోరాడు.





## సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం పోరుబాట - సీపీఐ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం సిపిఐ పోరు బాటకు సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో మండల సిపిఐ కార్యదర్శి మేకల రమేష్ అధ్యక్ష తన జరిగిన సమావేశానికి మల్లికార్జున ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని రైతులకు పంటల భీమా పథకం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నివేశ స్థలాలు, గృహ నిర్మాణ పథకం, అమ్మఒడి వాటివి అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొగ్గుచూప కుండ నిర్లక్ష దొరణి అవలంబిస్తున్నాడని తెలిపారు. ఈ సమస్యల పై సిపిఐ పోరుబాట చేస్తుందని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు కలసికట్టుగా రావాలని మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి పి.రామకృష్ణ, అక్కలన్న, గోవిందు, యుగంధర్ రెడ్డి, జి.పి. ఓబులేసు, తిరుపాల్ నాయక్, రెడ్డప్ప,కుల్లాయప్ప,మహేష్, వెంకట్రాముడు, వేణు, పాండు, విజయ్, రామాంజనేయులు, అదేప్ప, పాల్గొన్నారు.

## కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం



అగళి మేజర్ న్యూస్.మండల పరిధిలోని నరసాంభూది గ్రామంలో మంగళవారం కొల్లాపురి మహాలక్ష్మి జాతర ఉత్సవా లు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.. సోమవారం సాయంత్రం రత్నగిరి నుంచి శ్రీ కొల్లాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని వివిధ రకాల పూలు ఆభరణాలతో అలంకరించి మంగళ వా యిద్యాల నడుమ ఊరేగింపుగా నరసాంభూది గ్రామానికి తీసుకొచ్చి పట్టం కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఇప్పటికి అమ్మవారి జాతర మహోత్సవం జరిగి 14 సంవత్సరాలు గడచిన నేపథ్యంలో రత్నగిరి కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారిని నరసాంభూది గ్రామానికి తీసుకువచ్చి అమ్మవారికి ఘనంగా జాతర ఉత్సవాలునిర్వహిస్తున్నామన్నారు. నేడు మంగళవారం అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధలతో జ్యోతులను అర్పించిడం జరుగుతుందన్నారు.బుధవారం గ్రామంలో వాడవాడలా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. కావున మండలం లోని గ్రామ ప్రజలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## న్యాయమైన డిమాండ్లపై అంగన్వాడీల నిరసన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి, వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఐసిడిఎస్ పీడీ కార్యాలయం ముందు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల నాయకులు బ్యాల్ల అంజి ,అంగన్వాడి సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐసిడిఎస్ పిడి కార్యాలయం వద్ద రెండు గంటలపాటు బైఠాయించి నిరసన, తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బాలఅంజి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కార్మికుల వేతనాలను పెంచాలని, 2019 సంవత్సరం నుండి వేతనాలు పెంచలేదని, గత ప్రభుత్వంలో 42 రోజులపాటు ఆందోళన చేపట్టినా ,ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, సమ్మె ముగింపు సందర్భంగా 2024 లో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి దాన్ని విస్మరించారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు 26,000 వేతనం ఇవ్వాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్వాడి సెంటర్ల గా మార్చు, అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా, హెల్పర్లకు ప్రమోషన్లు, పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ల పోస్టులు భర్తీ, తదితర అంశాలతో కూడిన వినతి పత్రాన్ని పుట్టపర్తి సిడిపిఓ గాయిత్రికి అందజేశారు. పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనంత సాహితీ ప్రకాశం ఆశావాది

### - మూడవ వర్ధంతి కార్యక్రమంలో వక్తలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం పొట్టి శ్రీరాములు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "తెలుగు వెలుగు" సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ, కళా రత్న డాక్టర్ ఆశావాది ప్రకాశరావు మూడవ వర్థంతి సందర్భంగా సాహితీ సమాలోచన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి "తెలుగు వెలుగు" సంస్థ అధ్యక్షులు టి.వి. రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు జనప్రియ కవి ఏలూరి యంగన్న మాట్లాడుతూ..."విజ్ఞానమనే శక్తి వల్ల విశ్వనరులైన వారు ఎందరో ఉన్నారని, వారిలోఆశావాది ఒకరన్నారు. ఆయన అనంత సాహితీ ప్రకాశమని, నిత్యం ఏదో సాధించాలనే ఆశా జీవి అన్నారు..అందుకే ఆయన ఇంటిపేరు 'ఆసాది' అయినప్పటికినీ వారి గురువు ఆశావాదిగా నామకరణం చేశారన్నారు. అప్పటి నుండి ఏదో సాధించాలనే తపనతో నిరంతరం శ్రమించేవారు. ఆయన నండూరి రామకృష్ణమా చార్యుల వద్ద కవితా శిష్యులుగా, డాక్టర్ సి.వి. సుబ్బన్న వద్ద అవధాన శిష్యులుగా ఎంతో విజ్ఞానాన్ని గడించారు. ఆయన పద్మశ్రీని కైవశం చేసుకున్నాక వెంటనే తనువు చాలించడం చాలా బాధాకరమని" అన్నారు.ఆశావాది ప్రకాశరావు తనయుడు, కవి, రచయిత ,ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక మౌళి మాట్లాడుతూ... "నాన్న ఒక సాహిత్య శిఖరం అన్నారు.ఆయన ఒక నిరుపేద దళిత కుటుంబం నుండి వచ్చిన అవిశ్రాంత కృషీవలుడు. ఎంతో కష్టం, ఎన్నో అవమానాలు, మరెన్నో సంఘర్షణ లు ఎదుర్కొన్నారన్నారు .ఆయన జీవితం వడ్డించిన విస్తరి కాదు . పేదరికం వల్ల హాస్టల్లో ఉంటూ కేవలం రెండు పూటలా చాలీచాలని భోజనముతో ఉన్నతమైన చదువులు చదివిన ఉత్తమ విద్యార్థి అన్నారు.ఆయన తెలుగు పండిట్ గా ఉద్యోగ పర్వం ప్రారంభిస్తూ, తెలుగు అధ్యాపకులుగా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా మరెన్నో బాధ్యతలు నిర్వహించార కొనియాడారు. సాహిత్యం కోసం నిరంతరం శ్రమించారు. ఎన్నో గ్రంథాలు రచించారు. ఎందరో గురువుల దగ్గర శిష్యులుగా చేరి మరెందరికో గురువుగా పాఠాలు నేర్పారు. నేడు వారి శిష్యులు పెద్దపెద్ద హోదాలలో గుర్తింపును సాధించారు. ఒకనాడు ఇదే పాఠశాలలో విద్యార్థిగా చదివి, జాతీయస్థాయి గుర్తింపుతో 'పద్మశ్రీ' అవార్డును సాధించారని కొనియాడారు. నేడు 9వ తరగతి తెలుగు వాచకంలో పాఠమై ప్రకాశిస్తున్నారని" అన్నారు.ఈ సందర్భంగా వక్తలు అ.ర.సం కార్యదర్శి నానీల నాగేంద్ర, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ఆశావాది తిరుపతి రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, తెలుగు ఉపాధ్యాయులు తులసి రెడ్డి, కెమిస్ట్రీ ఉపాధ్యాయులు మల్లికార్జున తదితరులు ఆయన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ నాయకులు కే. అల్తాఫ్, కే. సుబ్బరాయుడు, కే.ఎల్.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్శిటి విద్యార్థినుల భద్రత కూటమి ప్రభుత్వానికి పట్టదా..?

### - వైసీపీ విద్యార్థి, మహిళా విభాగం నాయకుల విమర్శ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని సెంట్రల్ యూనివర్శిటి విద్యార్థినిల భద్రతను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వెసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి విమర్శించారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రం విద్యార్థులకు,మహిళలకు రక్షణ కరువైం దన్నారు. నిన్నటి రోజు బుక్కరాయసముద్రం మండలం జంతులూరు వద్ద ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యార్థినిల వసతి గృహములోని స్నాన గృహాలలోకి తొంగి చూస్తున్నా రని, వెంటనే ఆ విద్యార్థినిలు గమనించి అర్ధరాత్రి మహిళా విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం క్యాంపస్ గేటు ఎదుట రోడ్లమీద నిరసన వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు గతంలో జరిగాయని యూనివర్శిటి వీసీ, ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి తెలిసిన ఎందుకు స్పందించిన తగిన చర్యలు తీసుకోలేదా సమాధానం చెప్పాలన్నారు. సెంట్రల్ యూనివర్శిటిలో జరిగిన ఘటనకి విసి,పోలీస్, ప్రభుత్వాధికారులు తక్షణమే విచారించి బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్రీయ విద్యాలయపు వసతి గృహాల అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని విశ్వవి ద్యాలయానికి భద్రత పెంచాలని కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ మాట్లా డుతూ రాష్ట్రంలో మహిళలకు ఏమైనా జరిగితే తొక్కి నారా తీస్తా అన్న పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని,కేవలం పూజలు వ్రతాలకే పరిమిత మయ్యారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మహిళా మరియు విద్యార్థి విభాగం నాయకులు భారతి,నరేష్,మహేశ్వరి, శేఖర్, భాను, అనిత, చందు రాజేష్,సూర్య,రమేష్,అరుణ్ యాదవ్, కరుణాకర్,శివ,శశికళ తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు అరెస్ట్



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణ పరిసర ప్రాంతాలలో దారి దోపిడికి పాల్పడిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు.ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో సిఐ లు రాజగోపాల్ నాయుడు,జనార్ధన్, ఆంజనేయులు తో కలిసి డీఎస్పీ మహేష్ విలేకరుల సమావేశం ఏర్పా టు చేసి దారిదోపిడి సంఘటన పై వివరాలు వెల్లడించారు.డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ సడ్లపల్లి కి చెందిన నలుగురు వ్యక్తులు పని పాటు చేయకుండా చెడు అలవాట్లకు బానిసలుగా మారి సులభంగా డబ్బు సంపాదించాలని దారి దోపిడీలకు పాల్పడు తున్నారు. అయితే ఇంత వరకు వారి పై ఎలాంటి ఫిర్యాదు అంద లేదన్నారు.ఇదిలా ఉండగా ఫిబ్రవరి 14 న ఇల్లు ఇల్లు శాస్త్రాలు చెప్పి జీవనం సాగిస్తున్న సంకుల కుల్లాయప్ప అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెళుతుండ గా ఆయన్ని అడ్డుకొని ఓ మారు మూల ప్రాంతానికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శాస్త్రం పేరుతో మాకు తెలిసిన వారి ఇళ్ల ల్లో నీవు దొంగతనం చేశావు అని కులాయప్ప ను నిందితులు తీవ్రంగా కొట్టారు.ఆయన జేబులో ఉన్న 500 రూపాయలు నగదు తీసుకొని మొబైల్ ద్వారా తన అకౌంట్ నుండి 32500 వేల రూపాయలు నిందితుల అకౌంట్ లోకి జమ చేశారన్నారు.

బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి నేడు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.33000 నగదు, నాలుగు సెల్ ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు పంపడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.అదేవిధంగా ఇలాంటి దుశ్చర్యలకు ఎవరిని ఉపేక్షించడం ఉండదని వారిపై కఠిన చర్యలు తప్ప ఉన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారి గృహాల వద్ద ఆఫీసులో వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను అరికట్ట వచ్చు అన్నారు.

## కలియుగ దైవాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..



రొళ్ల మేజర్ న్యూస్:కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తో పాటు మడకశిర ఎమ్మెల్యే మరియు టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు సోమవారం రోజు దర్శించుకున్నారు దర్శనానికి విచ్చేసిన హోం మంత్రి శ్రీవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వంగలపూడి అనిత మరియు ఎమ్మెస్ రాజులకు ఆశీర్వచనము లతో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలన

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బిసి, ఈబీసీ, రెడ్డి,కమ్మ, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, మేదర, కుమ్మర శాలివాహన కులాలు, కాపు, బలిజ, రెడ్డి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రులకు సంబంధిత బ్యాంకుల సమన్వయంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈనెల 19 బుధవారం దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 184 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, సబ్సిడీ రుణాల పథకానికి సంబంధించిన అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని 19వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు హాజరు కావాలని ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గాండ్లపెంట, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రెక్కమాను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఎడిబి బ్యాంకు ) కదిరి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర లో గల వెటర్నరీ కాలేజ్ విద్యార్థులు ఈస్ట్ గోదావరి గరగల్లులో జరిగిన క్రీడా పోటీలలో అన్ని విభాగాలలోను విజేతలుగా నిలిచి మెడల్స్ ను ప్రశంస పత్రాలను పొంది విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వి శశి కుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,యూనిట్ ఇంచార్జ్ రమేష్, ఈశ్వర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ కింద పడి మహిళ మృతి..

మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నగర పంచాయతీ పరిధి లో గల వద్రపాలెం గ్రామ సమీపాన గల ప్రధాన రహదారిపై ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ కిందపడి కొల్లమ్మ అనే (45)సంవత్సరాల మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.అక్కడి స్థానికుల వివరాల మేరకు మడకశిర సమీప ప్రాంతాల నుండి మడకశిర పట్టణంలోకి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా నిత్యం తరలిస్తూ ఉంటారు ట్రాక్టర్కు ఇసుక నింపటానికి కూలీగా కొల్లమ్మ పనిచేస్తూ ఉండేది కొల్లమ్మ రోజు లాగానే ట్రాక్టర్ ఇంజిన్ లో కూర్చుని వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడిపోవడంతో ఇసుక లోడుతో ఉన్న ట్రాలీ వెనుక చక్రం కిందపడి అక్కడికక్కడే మృతి చెందిందని స్థానికులు తెలియజేశారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పౌష్టికాహారము, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము సీజనల్ వ్యాధులుపై అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి మహాత్మగాంధీ జ్యోతి బా పూలె ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల (బాలికల ) నందు డాక్టర్ జ్యోత్స్న అధ్వర్యములో విధ్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి , నులి పురుగుల నిర్మూలన, పౌష్టికాహారము , సీజనల్ వ్యాధులుపై అవగాహన కల్పించారు, ఇందులోబాగంగా పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులి పురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్త హీనత,పోషకాహార లోపం,శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునని, నీరసం మరియు ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు విరేచనాలు, బరువు తగ్గడం మొదలగు వాటి బారిన పడకుండా ఉండేదరని తెలియపరచుచు గోళ్ళనుచిన్నవిగా, శుభ్రముగా ఉంచుకొనవలెనని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగవలెనని, ఆహారము పై ఎప్పుడు కప్పి ఉంచవలెనని, కూరగాయలు, పళ్ళు శుభ్రమైన నీటితో కడిగిన తరువాతే ఉపయోగించు కొనవలెనని, ఏదైనా తినకముందు, తిన్న తరువాత,మరుగు దొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రము చేసుకోవాలని, పరిసరాలను శుభ్రముగా ఉంచుకొనవలెనని, బయట తిరిగేటప్పుడు బూట్లు/ చెప్పులు ధరించవలెనని, బహిరంగ ప్రదేశాలలో మలావిసర్జన చేయరాదని, ఎప్పుడు మరుగు దొడ్డిని ఉపయోగించి తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్య వంతమైన జీవనము సాగించాలని, వ్యాదులపట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, ఆరోగ్యము బాగలేనపుడు వెంటనే వైద్యులను సంప్రదించవలెనని తెలియజేశారు.వ్యక్తి గత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని తెలియపరచచూ తమ లక్ష్య సాధనకు ఆరోగ్యము ఎంతో అవసరమని తెలియపరచుచు ప్రతి విద్యార్తిని నేను,నా ఆరోగ్యం, నాలక్ష్యం తప్ప వేరే ఆలోచన లేకుండా చదువు పట్ల, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం లేకుండా బాగా చదుకొని తమ జీవిత లక్ష్యం నెరవేర్చుకొని ఆనందమైన జీవనం సాగించాలని మరియు "నోటచ్ " పాటించ వలెనని కొరడమైనది ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ప్రిన్సిపల్ జమునా బాయి అసిస్టెంట్ ప్రిన్సిపల్ శివ జ్యోతి, వార్డన్ రాధ, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, భార్గవి ఆశా కార్యకర్త గులాబ్ జాన్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వేదికలో అర్జీల వెల్లువ...



**రాయదుర్గం,మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని సీతారామ కళ్యాణ మండపం లో నిర్వహించిన పీజీఆర్ ఎస్ (ప్రజాసమస్యల పరిష్కార వేదిక)లో పలు సమస్యలపై అర్జీలు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సమక్షంలో నిర్వహించిన ప్రజా సమస్యల వేదికకు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ డీఎస్సీలో 25 వేల పోస్టులు టీచర్ పోస్టులుభర్తీ చేయాలని, నియోజకవర్గం లో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించాలని,ఆర్ఎంపీ డాక్టర్లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉండగా చిన్నారులు మొదలుకొని వృద్ధుల వరకు అధిక మోతాదులో యాంటీబయోటిక్ ,స్టెరాయిడ్ లాంటివి ఉపయోగించి ప్రజల మరణాలకు కారణం అవుతున్నారని , వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. బేడ బుడగ జంగం సామాజిక వర్గానికి చెందిన కులాన్ని ప్రభుత్వ జాబితాలో కులాన్ని గుర్తించి ఇంటి స్థలాలు , ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. బొమ్మనహాళ్, హిరేహాళ్ మండలాల్లో స్థానిక యువతకు 70 శాతం పరిశ్రమల్లో ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చి , ప్రజా ఆరోగ్యానికి సహకరించాలని తెలిపారు.

ప్రభుత్వ లేఔట్ లో దురాక్రమణలు గుర్తించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలపై ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని అర్జీ ఇచ్చారు. ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల సాధన కమిటీ సభ్యుడు నాదెఅలీ అర్జీని సమర్పించారు. 1998 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ ఒప్పందం పై పని చేసిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్ కోరారు. రాయదుర్గం పట్టణంలో విచ్చలవిడిగా జరుగుతున్న చర్చిల నిర్మాణాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు దేవరెడ్డిపల్లి రాజేష్ అర్జీలను అందించారు. బొమ్మనహాల్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనారోగ్యంతో పనిచేస్తున్న తనను తన స్వంత జిల్లా కడప కు బదిలీ చేయాలని అనారోగ్యంతో బాధ పడుతున్న చిలకమ్మ అర్జీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మూలన పడిన ఆర్ఓ ప్లాంట్లకు మరమ్మతులు చేయించి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, మోడల్ స్కూల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బంగి శివ సమర్పించారు. తమకు శ్మశానవాటికకు స్థలం కెటాయించాలని బెస్త కులస్తులు , మున్సిపాలిటీ పరిధిలో సీఎంఎఫ్ డీ అభివృద్ధి పనులు చేపట్టిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, అలాగే పట్టణంలోని జనాభా పెరగడం వల్ల కంపోస్ట్ యార్డ్ పూర్తిగా నిండిపోయి, సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆ కంపోస్టు యార్డు ను ఐదు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ పొరాళు శిల్ప , కౌన్సిలర్లు పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.అంతే కాకుండా సీపీఐ , సీపీఎం , ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో పాటు ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డిబిఎల్ఎన్ఎస్‌తో జేఎన్టీయూఏ ఎంఓయు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం సి ఈ ఏ హైదరాబాద్ కు చెందిన డి బి ఎల్ ఎన్ ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇంజినీరింగ్ సేవలను అందించడం, లైవ్ ప్రాజెక్టులతో సాంకేతికత ఆధారిత శిక్షణ, వర్క్ షాప్ లు, సిబ్బంది, క్లయింట్ ప్రాంగణంలో విస్తరణ కోసం అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ హెడ్, యూనివర్శిటీ డైరెక్టర్లు, డి బి ఎల్ ఎన్ ఎస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో డి. బాలు నాయక్, జీవన్ కుమార్ పాల్గొన్నారు.

## పులమతి పంచాయతీ రూ.51వేల ఆదాయం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని పులమతి పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ అశ్వర్థ నారాయణ అధ్యక్షతన చింత ఫల సాయం వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో 6 మంది పాటదారులు పాల్గొనగా.. పులమతి గ్రామానికి చెందిన రాము రూ.51 వేలకు పాట దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశ్వర్థ నారాయణ, ఈఓఆర్డి ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య ఇతరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో ఖాళీగా ఉన్న స్వీపర్లు, వంటవర్కర్లు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర సెక్రటరి ప్రసన్న వెంకటేసుకు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు యల్లన్న, ఎస్సీ,ఎస్టీ ఫోరం నాయకులు ముత్యాలు సోమవారం అమరావతిలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యల్లన్న మాట్లాడుతూ అనంతపురము జిల్లాలో వర్కర్ల కొరతతో విద్యార్థులకు సమాయానికి నాణ్యతతో కూడిన భోజనం, కూరలు అందించలేకపోతున్నారని వివరించారు. వెంటనే ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కురుగుంట గురుకుల పాఠశాలలో 6,7వ తరగతి విద్యార్థులకు భవనాలు లేక రేకుల షెడ్లల్లో తరగతులు నిర్వహిస్తున్నారని, వేసవి కాలం ప్రారంభమైతే ఎండ వేడికి షెడ్లల్లో విద్యార్థులు ఉండలేరని, వెంటనే పక్కా గృహాల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని సెక్రటరిని కోరారు. కోర్రపాడు గురుకుల పాఠశాలలో కొత్త బోరు వేయించి నీటి వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్ క్యాస్ మ్యారేజ్ చేసుకున్న జంటల పిల్లలకు కూడా గురుకుల పాఠశాలల ప్రవేశాల్లో 1శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఈ ఏడాది నుంచే 5,ఇంటర్ నోటిఫికేషన్ల ఈ అంశాలను ప్రస్తావించాలని యల్లన్న రాష్ట్ర సెక్రటరిని కోరారు.

## బిజెపి పాలనలో పేదలందరికి సంక్షేమ పథకాలు

**– జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ – బీజెపీలో చేరిన వంద కుటుంబాలు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలో ఇందిరానగర్ చెందిన ఆనంద్, నాగరాజులతో పాటు 100 కుటుంబాలు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సమక్షంలో సోమవారం బీజెపీలో చేరారు. వారికి బీజెపీ ఖండువాలను కొనకొండ్ల రాజేష్, సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, ఓలేటి, రత్తమయ్య,కిరణ్ గౌడ్,అశోక్ రెడ్డి, దేవి రెడ్డి లక్ష్మీదేవిలు వేసి ఆహ్వానించారు. కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజెపీ ప్రభుత్వ పాలనపై నమ్మకం కలిగిన ప్రజలు ప్రతిరోజు ఏదో ఒకచోట బిజెపిలోకి చేరడం శుభ సూచికచమన్నారు. కేంద్రంలో మోడీ నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ అట్టడుగు స్థానం ఉన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా అనేక కార్యక్రమాలు తలపెట్టారన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు ఉండేలా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇల్లు ఇస్తున్నానని, కరోనా సమయం నుంచి ఉచిత బియ్యం ఇస్తూ పేద ప్రజలకు భరోసాగా నిలుస్తున్న బిజెపి ప్రభుత్వమన్నారు. భవిష్యత్తులో పేదల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ నాయకత్వంలో కాబోతున్నాయని తెలిపారు. నూతనంగా పార్టీలకు చెందిన ప్రతి ఒక్కరు కూడా పేదలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడుతూ ప్రజా నాయకుడిగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజెపీ మండల అధ్యక్షులు పవన్ దర్శన్, అయ్యన్న, ఇలియాజ్, అంజి బాబు, అనంత కుమారి, ఈశ్వర్ ప్రసాద్, శివ నాగరాజు ,లక్ష్మణ్, చిరంజీవి, నాగేంద్ర, దామోదర్, భాష, ఆశావాది రవి కుమార్ ,చక్రధర్, రఫీ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీపీఎంఓ డా.రవిశంకర్ సోమవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రికి వచ్చే రోగులు, గర్భవతులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు, రోజు ఆస్పత్రిలో ఓపికి వచ్చే ప్రజలకు వైద్య సేవలను కూడా ఆరా తీశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. ఆసపత్రి పరిసరాల పరిశుభ్రత, టిబి కేసులు, లేప్రోసీ కేసులు నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో గర్భవతులు 86, హై రిస్క్ గర్భతులు 23 మంది ఉన్నట్లు ఆస్పత్రి వైద్యులు డీపీఎంవోకు వివరించారు. అందరికీ వైద్య సేవలు నాణ్యతగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఫణి, సీహెచ్‌వో లక్ష్మినారాయణ, సూపర్ వైజర్ విజయలక్ష్మి, రాము, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరి, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్సులు, ఎఫ్ఎన్‌వో, ఆఫీసు సభార్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పక్షి జాతుల గుర్తింపు

**– అటవీశాఖాధికారి చక్రపాణి**



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని అటవీ ప్రాంతంలో పక్షుల జాతులను గుర్తిస్తున్నట్లు అటవీ శాఖ అధికారి చక్రపాణి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల 14 నుంచి 17 వరకు ది గ్రేట్ బ్యాక్ యార్డ్ బర్డ్ కౌంట్ జరుగుతుంది. 1998 వ సంవత్సరములో ద నేషనల్ అడుబాన్ సొసైటీతో కలిసి కార్మె ల్ ల్యాబ్ ఆఫ్ ఆర్ని థాలజీ వారు పక్షుల ను లెక్కించడం మొద లుపెట్టారన్నారు. పక్షులు మన నేస్తాలు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని, పర్యావరణ సమతుల్యతకు మంచి సూచికలు, వాటిని, వాటి ఆవాసాలను పరిరక్షించడం మనందరి కర్తవ్యమని, ఫౌండేషన్ ఫర్ ఏకలాజికల్ సెక్యూరిటీ సంస్థ, జిల్లా అటవీ శాఖ సంయుక్తంగా నిర్వహించిన పక్షులను పలకరి ద్దామని జిల్లా అటవీ అధికారి చక్రపాణి పిలుపు నిచ్చారు. పక్షులను లెక్కించుట కొరకు ఒక నిర్ణీత స్థలములో నిలబడి కనీసం 15 నిమి షాల పాటు కనిపించే అన్ని రకాల పక్షి జాతులను, వాటి సంఖ్యను వ్రాసుకోవాలి.ఈ విధంగా చేయడం ద్వారా విభిన్న పక్షిజాతులు పర్యావరణ పటిష్టతకు తోడ్పడతాయని అర్థం చేసుకోవచ్చు.పక్షులు ఆరోగ్యకరమైన వ్యవస్థకు సూచికలన్నారు. జనాభా గణన పశుగణన, వన్యప్రాణుల సంఖ్యను లెక్కించి నట్లుగా పక్షి గణన కూడా ఉంటే బాగుం టుందన్నారు. చాలా ప్రాముఖ్యత సంతరిం చుకుంటుందన్నారు. ఎన్ పి కుంట మండలం లో పెడబల్లి డ్యాం పరిసర ప్రాంతాలైన ఎగువతూపల్లి, పాపన్న గారి పల్లి, సారగుండ్లపల్లి, నాగంవారిపల్లి ,పెడబల్లి డ్యాం దిగువ భాగంలో (యేరు) పక్షులను లెక్కించుటకు ఐదు బ్యాచ్ లుగా విడిపోయి ఉదయం రిజర్వ్ ఫారెస్ట్, కొండలు , ఉమ్మడి వనరులు, చెరువులు, చిత్తడి నేలలు , వ్యవసాయ భూములలో పక్షులను లెక్కించడం జరిగింది. 5 బ్యాచులు కలసి చేసిన ఈ లెక్కింపులో 45 పక్షి జాతు లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా, కదిరి ఫారెస్ట్ రేంజ్ లో ఉన్నటువంటి అటవీశాఖ సిబ్బంది , ఎఫ్ఈఎస్ స్టేట్ హెడ్‌లీడ్ భక్తర్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలకు పరిష్కారం జరిగేనా?

**– అనుమానం వ్యక్తం చేసిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ కళ్యాణమండపంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " లో ప్రజల నుండి అందిన అర్జీల సమస్యలకు పరిష్కారం దొరికేనా? అంటూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అనుమానం వ్యక్తం చేశారు. అర్జీలు ఇచ్చిన అనంతరం స్థానిక బిఎస్పి పార్టీ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గం లో ప్రధానంగా ఆరు సమస్యలు పై గ్రీవెన్స్ లో అర్జీలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజల నుండి వెలువడుతున్న సమస్యలు పరిష్కరిం చేందుకు ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. అయితేరాయదుర్గం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయిలో ఉన్న అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయడం లేదని విమర్శించారు. అధికారులు నిర్లక్ష్యం వల్లే రాయదుర్గంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు కోకొల్లలు గా అర్జీలు ప్రజల నుండి వచ్చాయన్నారు. పట్టణంలోని లేఅవుట్లలో అక్రమాలకు గురి అవుతున్న ఇంటి స్థలాల దురాక్రమణల పైన, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, మైనింగ్ మాఫియా లపై అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రజలు ప్రశాంతతతో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన గ్రీవెన్స్ డే లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను పక్కనే కూర్చోబెట్టుకుని ప్రజావేదికను రాజకీయ వేదికగా మార్చారని కలెక్టర్ పై మండిపడ్డారు. అధికార పార్టీ ఆగడాలతో ఎదుర్కొంటున్న ఇబ్బందులు , వేధింపులు , ఆక్రమణలు , దౌర్జన్యాలపై ఎంతోమంది ప్రజలు జిల్లా అధికారుల ద్వారా తమకు న్యాయం జరుగుతుందని గ్రీవెన్స్ కు వస్తారని, అలాంటి ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అధికార పార్టీ నాయకుల ను కూర్చోబెట్టుకుంటే ప్రజలకు మీరేం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అలాగే బొమ్మనహాళ్, హీరే హాళ్ మండలాల్లో విచ్చలవిడిగా వెలసిన పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి చెల్లించే పంట నష్టపరిహారం ఏ మూలకు సరిపోవడం లేదని , కనీసం ఎకరాకు 20 వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. గతంలో చౌక ధాన్యపు బియ్యం ఇంటింటికి వెళ్లి ప్రజలకు సరఫరా చేసేవారని , ప్రస్తుత ప్రభుత్వంలో స్టోర్ డీలర్లు చౌకదుకాణాల్లోనే పంపిణీ చేస్తున్నారని, అయితే డబ్బాలు పెట్టి తూకాలు వేసి ఒక్కొక్క లబ్ధిదారునికి కనీసం మూడు కేజీల వరకు తక్కువ బియ్యం పంపిణీ చేస్తున్నారనే విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాలూకా అధ్యక్షులు జయచంద్ర , మండల అధ్యక్షులు హనుమంతు , కన్వీనర్ కృష్ణ పార్టీ కార్యకర్తలు,శ నాయకులు పాల్గొన్నారు.

# నగర మేయర్ వసీం సలీంను సన్మానించిన ముస్లింలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ఛాంబర్ లో ముస్లింలు ఘనంగా సన్మానించారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఇటీవల ముస్లిం, హిందువుల స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఇటీవల జరిగిన ముస్లిం పండుగ అత్యంత వైభవంగా జరిగేందుకు కృషిచేసిన నగర మేయర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ముస్లింల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుద్దిన్ మసీదు సభ్యులు పర్వేజ్, షబ్బీర్, కార్పొరేటర్ కమల్ భూషణ్, వైఎస్ఆర్సిపి నేతలు సుబ్బయ్య, దాదా ఖలేందర్, సీనా తదితరులు పాల్గొన్నారు.



## లేపాక్షి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మారథోత్సవాలకు ఏర్పాట్లు

### - ఉత్సవాలకు జిల్లా అధికారులను ఆహ్వానించిన లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్

హిందూపురం మేజర్ న్యూస్:- నియోజకవర్గ పరిధిలో ని లేపాక్షి లో వెలసిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో 25-02-2025 నుండి 01-03-2025 వరకు జరిగే మహ శివరాత్రికళ్యాణ, రుద్ర,చండియగ,బ్రహ్మారథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సమాజసేవకు కరణం రమానందన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులను సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , సబ్ కలెక్టర్ , జిల్లా ఎస్పీ వి.రత్న, జిల్లా రెవెన్యూ అధికారి , పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, హిందూపురం డి.ఎస్.పి కేవీ మహేష్ లకు ఆహ్వాన పత్రికలను అందజేసిన పూజా కార్యక్రమాలకు వారిని ఆహ్వానించడం జరిగింది. ప్రపంచ నలుమూలల నుండి విచ్చేయుచున్న భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## సమస్యలను పరిష్కరించండి

### - సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యాలయం బయట గంటపాటు బైఠాయించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రకు అందజేశారు. అంగన్వాడీ వర్కర్లు చేసిన ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, మధు, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొని వారి ప్రత్యక్ష మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్ , రాయదుర్గం ఐసీడీఎస్ అధ్యక్ష , కార్యదర్శులు గోవిందమ్మ , కోశాధికారి రాధమ్మ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## రాజకీయ వివక్షతతో దళిత అధికారిని బలి చేశారు

### విద్యుత్ శాఖలో రాజకీయ జోక్యం...

### బదిలీ చేసిన ఎస్ఈని రీ కాల్ చేయాలి..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కుల వివక్షత ఉన్నతాధికారులను వెంటాడుతూ కాటేస్తుందని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఎస్ఈ కొమ్ము సంపత్ కుమార్ అక్రమ బదిలీ ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని సాకే హరి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదిలోనే విధుల్లో చేరడాన్ని కుల దురహంకారంతో వ్యతిరేకించారని విద్యుత్ శాఖ సీఎండి చైర్మన్ ఉత్తర్వులన్నప్పటికి మంత్రి అండదండలతో రెండు రోజులు అడ్డుకోవడం జరిగిందన్నారు.అప్పట్లో ఎస్సీ,ఎస్టీ విద్యుత్,ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో అనుభవము నిజాయితీ అన్ని కలిగి ఉన్నప్పటికీ దళిత అధికారి ఉన్నత స్థానంలో ఉండడం ఇష్టం లేకనే అనేక అవినీతి ఆరోపణలున్న వ్యక్తిని ఎస్ఈ గా మంత్రి సిఫారసు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలోనే ఎస్ ఈ స్థానంలో ఒక అధికారి కొనసాగుతుంటే దానిని కూటమి ప్రభుత్వంలోని అగ్రకులాల వారు జీర్ణించుకోలేక బదిలీ వేటు వేయడం సిగ్గుచేటన్నారు.ఎస్ ఈ సంపత్ కుమార్ రాజకీయ కులవివక్షత బదిలీని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.లేదంటే ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, సీఎండీ సంతోష్ రావుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# విద్యార్థిని చితకబాదిన టీచర్..

### - శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్‌ను సీజ్ చేయాలి..

### - మూడో తరగతి చదువుతున్న విద్యార్థిపై బెత్తంతో వాతలు పడేటట్టు బాదిన టీచర్ పవిత్ర పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో కురుగుంట దగ్గర ఉన్న శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి జయసూర్య ను హోంవర్క్ రాయలేదని కారణంతో బాడీ మొత్తం కట్టితో వాతలు పడే విధంగా కొట్టడం ఏమిటని విద్యార్థి నాయకులు ప్రశ్నించారు. వారి తండ్రి నిన్నటి రోజున స్కూల్ దగ్గరికి వెళ్లి ఎందుకు కొట్టారని అడుగుతున్నప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు నిర్లక్ష్యంగా సమాధానం తెలపడం జరిగిందని, సోమవారం విద్యార్థి సంఘాలుగా తల్లిదండ్రులతో కలిసి శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ దగ్గరికి వెళ్లి మాట్లాడగా విద్యార్థిని చావబాదమే కాకుండా తల్లిదండ్రులకు సరైన సమాధానం తెలుపకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థిని కొట్టిన టీచర్ కనీసం కనికరం లేకుండా తల్లితండ్రుల పై గట్టిగా అరుస్తూ వెళ్లడం జరిగిందన్నారు. సోమవారం డీఈవో ప్రసాద్ బాబు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి సంఘం నాయకులు వెళ్లి జరిగిన సంఘటనను డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూలు ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో విద్యాసంస్థలలో విద్యార్థులు చాలామంది కొట్టడం తిట్టడం వలన ఆత్మహత్యలు, సూసైడ్ అటెంప్ట్ లు చేసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నప్పటికీ, జిల్లాలో విద్యాసంస్థల యాజమాన్యాలపై తీరు మారలేదు. మూడో తరగతి చదువుతున్న విద్యార్థి ని అంతగా కొట్టాల్సిన పని ఏముందని ప్రశ్నించారు. అదేవిధంగా శ్రీ





భారతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలను కళ్యాణ్ దుర్గం రోడ్డులో ఉన్నట్టుగా డీఈఓ కార్యాలయంలో ప్రవేశం తీసుకుని ఇప్పుడు షిఫ్టింగ్ కురుగుంట దగ్గర నడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఒక ప్రైవేట్ విద్యాసంస్థలు నడపడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. దీనిపైన జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపించి తక్షణమే శ్రీ భారతీ ఎడ్యుకేషనల్ సోసైటీ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూమిని కబ్జా చేయలేదు... మాపై తప్పుడు ఫిర్యాదులు చేశారు..

### - జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు

### - ప్రజా సంఘాలను కలుపుకొని న్యాయపోరాటం చేస్తాం..

### - ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం లెక్చరర్స్ కాలనీ లోని సర్వేనెంబర్ 93-1, 93-2 లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేస్తే.. అప్పటికే దాన్ని ఆక్రమించిన కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అది ప్రైవేటు భూమిగా చిత్రీకరించి సర్వే నంబర్ 95 లో పేదలు గుడిసెలు వేసినట్టుగా తప్పుడు ఫిర్యాదు చేశారని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు, ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు మాట్లాడారు. సర్వే నంబర్ ని తప్పుగా చూపుతూ.. కావాలని తమపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని.. ఇదివరకే దీనిపై జిల్లా కలెక్టర్కు కూడా తాము అర్జీ సమర్పించామన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే జిల్లా సర్వేయర్ తో సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల ప్రోద్బలంతో అధికారులు పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడితే ప్రజా సంఘాలన్నిటిని కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి పేదలకు



న్యాయం చేయాలని.. ప్రభుత్వ భూమి పేదలకు చెందుతుంది కానీ.. ఆక్రమణలకు అక్రమాలకు పాల్పడే పెద్దలకు కాదన్నారు. నిలువ నీడలేని పేదలకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని గట్టు రామాంజనేయులు, జొల్లు ఓబుల రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం గౌసియా, జై భీమ్ రావ్ భారత్ పార్టీ నగర అధ్యక్షురాలు రమాదేవి, ఇందిరమ్మ, లక్ష్మీదేవి, మారుతమ్మ, నక్షత్రమ్మ రాములమ్మ ప్రియాంక గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల నిరసన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్ లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి జి ఎల్ నరసింహులు, వివి రమణ, అంగన్వాడి నాయకురాలు రంగమ్మ ,ఆశీర్వాదమ్మ, కార్యకర్తలు నిరసన చేపట్టారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లగా మార్చాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలకు అమలు చేయాలని, మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్తల దాన సంస్కారాలకు 20000 ఇవ్వాలని, ఇతర డిమాండ్లతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మణిమాల, నాగమణి, వరలక్ష్మి, సునీత బాయి, కుల్లాయప్ప, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# ప్రజా వేదికా? లేక పరిహాస వేదికా.?

## - కలెక్టర్ పై ఆగ్రహించిన వెన్నపూస రవీంద్రారెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అర్జీలు తీసుకోవాల్సిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వేదికను వదిలి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసుల తో గంటల కొద్దీ ప్రత్యేక గదిలోకి వెళ్లి చర్చించడం పై వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు . ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఉపాధి హామీ పథకం సక్రమ నిర్వహణపై కలెక్టర్ కు అర్జీ ఇచ్చిన అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. సమస్య పై వినతులు ఇవ్వడానికి వస్తే కలెక్టర్ పక్క గదిలోకి వెళ్ళి ఎమ్మెల్యే తో గంటల కొద్దీ రహస్య మంతనాలు జరపడం దేనికి సంకేతం అని మండిపడ్డారు. ఇది ప్రజా వేదికా? లేక పరిహాస వేదికా? లేక ప్రజలను అపహాస్యం చేసే వేదికా? అనే విషయం కలెక్టర్ స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అట్టహాసంగా జరుగుతుంది. సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు తమ అర్జీలతో వేదికకు వస్తే అక్కడున్న కలెక్టర్ వినోద్ కుమార్ మరియు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రత్యేకంగా ఒక రూములో కూర్చుని గంటపాటు చర్చించుకోవడం వల్ల అర్జీలు ఇవ్వడానికి వచ్చిన వారు కలెక్టర్ కోసం గంటల కొద్ది వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేను కూర్చోబెట్టుకొని అర్జీలు ఎలా స్వీకరిస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ తెలుగుదేశం నాయకుల కనుసన్నల్లో మెలుగుతున్నానని ప్రజలకు చాటి చెప్పడానికి గంటలకొద్దీ ఎమ్మెల్యేతో మాట్లాడతారా? అంటూ ప్రశ్నించారు. కాలవ శ్రీనివాసులు కూడా తానేమి చెబితే అదే జరుగుతుందని, కలెక్టర్ తన చెప్పుచేతల్లో ఉన్నాడని చెప్పడానికి తన ధర్పం ప్రదర్శించారా? అని ప్రశ్నించారు. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో వ్యయప్రయాసాల కోర్చి అర్జీలు ఇవ్వడానికి వస్తే గంటలకొద్దీ కలెక్టర్ వినోద్ కుమార్ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులతో కలిసి ప్రత్యేకంగా గదిలో మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ప్రజా వేదికను అపహాస్య వేదికగా మార్చకుండా నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించాలని ఆయన హితవు పలికారు. తదనంతరం తానిచ్చిన అర్జీ గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని తను చేతుల్లోకి తీసుకొని, ఉపాధి హామీ పనులను గ్రామసభల తీర్మానాలతో, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో నిమిత్తం లేకుండా, తమ ఇష్టారీతిన కాంట్రాక్టర్లకు అప్పగించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించగా, ఇది ఉపాధి హామీ చట్టం ఉల్లంఘన క్రిందికి వస్తుందని, చట్ట విరుద్ధమని, అలా ప్రైవేటు కాంట్రాక్టర్లకు కేటాయించిన పనులను వెంటనే రద్దు చేయాలని తీర్పు ఇచ్చిన విషయం అధికారులకు తెలుసన్నారు. ఉపాధి హామీ చట్టం అమలులో ప్రధాన భూమిక వహిస్తున్న డ్వామా పి.డి., జడ్పీ సీఈవో, ఎంపీడీవో, పిఓ, ఏపీవో మరియు సంబంధింత జిల్లా అధికారులు జరుగుతున్న అవకతవకలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని, ఉల్లంఘించిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని, ఏ ఉద్దేశం కోసం ఉపాధి హామీ చట్టం వచ్చిందో , ఆ ఉద్దేశం నెరవేరడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఇచ్చిన అర్జీలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు , ఎంపీపీలు , ఎంపీటీసీలు , సర్పంచ్ లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులకు రక్షణ కల్పించాలి

## - ఎస్పీ జగదీష్‌కి ఐద్వా, ఎస్ఎఫ్ఐ వినతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థిని హాస్టల్లో జరిగిన ఘటనపై సమగ్రమైన విచారణ జరపాలని ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ఎస్పీ జగదీష్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం జంతులూరు వద్ద ఉన్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీ వివిధ రాష్ట్రాల నుంచి విద్యను అభ్యసించడానికి విద్యార్థిని విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీకి వస్తున్నారు. నూతనంగా ప్రారంభించిన సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థిని హాస్టల్ బాత్రూమ్స్ లో గుర్తు తెలియని వ్యక్తులు తొంగి చూస్తుండడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఘటన గత మూడు నెలల క్రితం ఒకసారి జరిగితే సమస్య పరిష్కారం కోసం యూనివర్సిటీలో కెమెరాలు ఏర్పాటు చేయాలని సందర్భంగా విద్యార్థులందరూ కోరారు. పూర్తిస్థాయిలో ఇప్పటివరకు సీసీ కెమెరాలు లేకపోవడం రెండు రోజుల నుంచి యూనివర్సిటీలో సరిగా కరెంటు సరఫరా లేకపోవడం కారణంగా మరొకసారి ఇలాంటి సమస్య పునరావృతం అయినందున సమగ్రమైన విచారణ జరిపించి యూనివర్సిటీ హాస్టల్ భవనాల వద్ద తొంగు చూస్తున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సమస్య మరోసారి రాకుండా సీసీ కెమెరాలు మొత్తం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు చంద్రిక, అశ్విని ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్, పట్టణ కార్యదర్శి శివ, పట్టణ ఉపాధ్యక్షులు సోము తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో సన్మానం..

తనకల్లు, మేజర్ న్యూస్ : నూతనంగా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యునిగా ఎన్నికైన సోంపాలెం నాగభూషణంను మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దృశ్యాలువలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయి బ్రాహ్మ ణులకు పదవులు ఇచ్చి గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని సోంపాలెం నాగభూషణం ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ కి ఉన్నంత వరకు కొనసాగుతానని, ఎమ్మెల్యే కందికుంట బాటలోనే నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సాధికారిక కమిటీ సభ్యులు మీరాసివేమనా రాయణ జనసేన మండల కన్వీనర్ కె.వి రమణ, రాజన్న, ఆదినారాయణ ,శ్రీనివాసులు, ఆది, శివ, శంకర బాబు, హరి, శ్రీనివాసులు, సాయి, రామాంజులు, ఉపేంద్ర, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.





# కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఖాతాదారులకు, వివిధ వర్గాల ఆర్థిక అభివృద్ధికి కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలు, పథకాల గురించి సోమవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని కడప ఆర్ డి డి ఎం సముద్రాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమ ఆర్థిక అభివృద్ధికి కెనరా బ్యాంక్ పలు సేవలందిస్తుందని, వ్యవసాయ, వాణిజ్య, కుటీర, పరిశ్రమలకు, చేతి వృత్తుల వారికి, మహిళల ఆర్థిక అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తున్నామని ఖాతాదారులకు అవసరమైన మరిన్ని సేవలు అందించడానికి ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకించి మహిళా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కెనరా ఏంజెల్ నూతన పథకం ద్వారా మహిళా క్యాన్సర్ కేర్ ట్రీట్మెంట్ కొరకు 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందించి పథకాన్ని చేపట్టడం జరిగిందని, ఇందుకుగాను మహిళల ఖాతాలో మూడు నెలల కాల పరిమితి వరకు 5000 రూపాయలు నగదు నిల్వచేసిన మూడు లక్షల వరకు వైద్య సాయం అందివ్వడం జరుగుతుందని, 30000 ఉంచిన ఐదు లక్షల వరకు, లక్ష రూపాయలు ఉంచిన 10 లక్షల రూపాయల వరకు ఉచిత క్యాన్సర్ ట్రీట్మెంట్ కొరకు సాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంక్ మేనేజర్ నరసింహులు, థాంక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించాలి

## - తహసీల్దార్లకు సూచించిన జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ



రాయదుర్గం, మేజర్ న్యూస్: తహసీల్దార్ కార్యాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. స్థానిక రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయం మరియు. గుమ్మ గట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రికార్డ్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలని మరియు రికార్డులను క్రమ పద్ధతిలో అమర్చి వాటి యొక్క వివరములు తెలుపు విధంగా సూచన కార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు గదికి సంభంధించిన రిజిస్టరును నిర్వహించాలన్నారు. అన్ని కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉద్యోగులు అందరూ నిర్ణీత సమయంలో కార్యాలయానికి హాజరు కావాలన్నారు. భూమి సమస్యలు మరియు రెవెన్యూ సేవల మీద ప్రత్యేక దృష్టి ఉంచి వాటిని నిర్ణయించిన సమయంలో పరిష్కరించాలన్నారు. అలాగే కార్యాలయం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని జేసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత బాబు, రాయదుర్గం తహసిల్దార్. నాగరాజు, గుమ్మగట్ట తహసీల్దార్ శ్రీనివాసులు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాకు వెళ్లిన మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి

తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి కి చెందిన 40 మంది భక్తులు మహా కుంభమేళా కు వెళ్లి తిరిగి వస్తుండగా కాశీ కి 32 కిలోమీటర్ల దూరంలో బస్సు ను లారీ ఢీకొని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు గాయాలు అవ్వడం తెలిసింది. అయితే సోమవారం ప్రమాద బాధితుల లో పట్టణంలోని చేనేత కాలనీకి చెందిన నాగలక్ష్మి అనే మహిళ మృతి చెందింది. మిగిలిన ఆరుగురికి వైద్య సేవ అందిస్తున్నట్లు వివరాలు వెల్లడయ్యాయి.యాత్రకు వెళ్లిన మిగిలిన వారి కోసం అధికారుల పర్యవేక్షణలో వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.





## శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

లేపాక్షి,మేజర్ న్యూస్: లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం నందు ఈనెల 25 నుంచి మార్చి 1వ తేది వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఉన్నతాధి కారులను ఆహ్వా నించారు. సోమవారం సాయంత్రం రూరల్ సీఐ జనార్ధన్ లేపాక్షి ఎస్ఐ నరేంద్ర కు లేపాక్షి ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్ ఆహ్వా నించారు. అదేవిధంగా ఉత్సవాలు విజయ వంతం కావడానికి అందుకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.సిఐ ఎస్ఐ సానుకూలంగా స్పందించారు.

## 18 19 తేదీల్లో లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు ఈ నెల 18, 19 వ తేదీలలో బీసీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పూలరెడ్డప్ప తెలి పారు. 18వ తేది ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారు,

19వ తేది ఉదయం 10:30కు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు, అదే తేదీన 3 గంటలకు యూనియన్ బ్యాంకు (ఆంధ్ర బ్యాంకు) కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు అందరూ ఇంటర్వ్యూకి హాజరు కావాలని, ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వాటిని తప్పక తీసుకురావాలని కోరారు.

## గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

### – నివాళులు అర్పించిన నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని నల్లమాడ పంచాయతీ పరిధిలో కొండ్రవారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పాముదుర్తి. ఓబులేసు గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఓబులేసు ఆటో డ్రైవర్ గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఓబులేసుకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నల్లమాడ లోనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించిన అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలపడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి తెదేపా నాయకులు తెలపడంతో వారి కుటుంబ సభ్యులను ఫోను ద్వారా పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని అధైర్య పడవద్దని భరోసా కల్పించినట్లు నాయకులు తెలిపారు.పరామర్శించిన వారిలో డీలర్ నరసింహులు, శ్రీరాములు, గంగాద్రి, లక్ష్మన్న, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, డైరెక్టర్ నరసింహులు, డీలర్ రంగలు, అనిమేటర్ జి దామోదర్ , సి నరసింహులు, శ్రీరాములు, గంగాద్రి, పెయింటర్ లక్ష్మణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వారి కుటుంబాన్ని